18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

ఆదివారం | 22 డిసెంబర్ 2024 | పేజీలు 12










## భూ కబ్జాలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉక్కు పాదం

**తెల్లవారుజామున అక్రమ కట్టడాలు తొలగింపు**

**కబ్జా చేస్తే కఠిన చర్యలు రెవిన్యూ అధికారులు హెచ్చరిక**




2లో


## ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రానున్న జనవరి 2025 నెలలో మూడు రోజుల పాటు నిర్వ హించ నున్న ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకల పర్యాటకులకు చేరేలా విస్తృత ప్రచారం చేయాలని పర్యాటకశాఖ అధికారులను ఆదేశించారు. పెద్ద ఎత్తున ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ వర్గాల వారిని భాగస్వామ్యం చేసి ఘనంగా పండుగ



ను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని, సంబంధిత శాఖల అధికారులు వారి విధులను, ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జనవరిలో నిర్వహించనున్నఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకల నిర్వహణపై ఎస్పీ సుబ్బ రాయుడు, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, జూక్యూరేటర్ సెల్వం, పర్యాటక శాఖ రీజనల్ డైరెక్టర్ డా.రమణ ప్రసాద్‌లతో కలిసి సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్, జిల్లాపర్యాటక కమిటీ చైర్మన్ హోదాలో సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారని ఘనంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ఉత్సవం గురించి సోషల్ మీడియా తదితర వేదికల ద్వారా రాష్ట్ర దేశ ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో ఫ్లెమింగో ఫెస్టివల్ 2025ను నిర్వ హించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ ముంబై, శ్రీసిటీ వంటి తదితరులను కూడా భాగస్వామ్యం చేయడం జరుగుతున్నదన్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 నిర్వహణ ఐదు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని నేలపట్టు పక్షుల అభయారణ్యం, అటకానితిప్ప షార్ సమీప రహదారిలో, బీవీపాలెం పులికాట్‌సరస్సు, ప్రభుత్వ జూనియర్ కళాశాల సూళ్లూరుపేట, శ్రీ సిటీ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని, వివిధ కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. సదరు ప్రాంతాలలో ఇంచార్జి అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని విస్తృతమైన ఏర్పాటపై అధికారులకు సిబ్బందికి విధుల కేటాయింపు ఉంటుందని తెలిపారు. ఇందుకొరకు సదరు ఉత్సవాలు నిర్వహించే ప్రాంతాలలో రహదారుల మరమ్మత్తులు, పరిశుభ్రత, వేదిక ఏర్పాటు, బందోబస్తు, తాగునీరు


మిగతా 2లో





## భూ కబ్జాలపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఉక్కుపాదం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు పలు ప్రాంతాలలోని భూ కబ్జాలపై ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలతో అక్రమ కట్టడాలు తొలగించారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గం వారిగా అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకుంటానని హెచ్చరించిన మాట విధిమే. అందులో భాగంగా శనివారం మండలంలో కుర్రకాల్వ, సూరప్పకసం, చెంగారెడ్డిపల్లి పంచాయతీలలో



సుమారు 144 పైగా అక్రమ కట్టడాలను రెవెన్యూ సిబ్బంది, పోలీసు యంత్రాంగం ద్వారా పదుల సంఖ్యలో జెసిబిలతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. మండల రెవిన్యూ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అక్రమ కట్టడాలు చేపట్టి కబ్జా రాయుడు దగ్గర ఫెదర్ ఎవరు తక్కువ ధర ఇంటిస్థలాలు వస్తాయని కొనుగోలు చేయకండని హెచ్చరించారు.

## స్మార్ట్ లాక్స్‌తో దొంగతనాలకు చెక్ : డీఎస్పీ

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** స్మార్ట్ లాక్ బిగించుకోవడంతో దొంగతనాలకు చెక్




పెట్టవచ్చునని నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు తెలిపారు. టూటౌన్ స్టేషన్‌లో స్థానికులకు స్మార్ట్ లాక్ నుమసీదులు, గుడులు, చర్చిల్లో ఈ స్మార్ట్ లాక్ వాడడం వల్ల దొంగతనానికి పాల్పడితే సైరన్‌సౌండ్ వస్తుందన్నారు. తద్వారా దొంగతనాలకు చెక్ పెట్టవచ్చునన్నారు. ప్రతి ఒక్కరూ ఈ స్మార్ట్ లాక్ ను వినియోగించుకోవాలన్నారు. శనివారం నాయుడుపేటలోని డీఎస్పీ కార్యాలయంలో స్మార్ట్ లాక్ అలారమ్ సిస్టమ్‌పై ఆలయ ధర్మకర్తలు, వ్యాపార్తులు, పూజారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ బాబిలు స్మార్ట్ లాక్ అలారమ్ సిస్టమ్‌పై అవగాహన కల్పించారు. డీఎస్పీ చెంచుబాబు మాట్లాడుతూ నేటి సమాజం ఎంత అభివృద్ధి చెందుతుందో, అదేవిధంగా దొంగలు కూడా వాళ్ల నైపుణ్యాన్ని కొత్త కొత్త టెక్నాలజీ తో ఇళ్లల్లో, ఆలయాలలో దొంగతనాలు చేస్తూ వస్తున్నారన్నారు. గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలు ఎక్కడికైనా ప్రయాణమై వెళ్లేటప్పుడు గృహాలకు సైరన్ లాక్ వేసి ఇంట్లో ఉన్న నగదు గాని బంగారు ఆభరణాలు గాని భద్రపరుచుకోవాలని తెలిపారు. ఈ లాక్‌ను ఇళ్లకు, దేవాలయాలకు, ఉపయోగించుకొని దొంగల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, వ్యాపార్తులు, పూజారులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మెచ్చే పాలన జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**నాయుడుపేట టౌన్, మేజర్‌న్యూస్:** సంక్షేమ పథకాల సృష్టికర్త చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత ఐదేళ్ల పాలనలో ప్రజలుజీవితాల్లో సమూల మార్పులకు నాంది పలికారని నాయకుడు పేదల పక్షపాతి మాజీ సీఎం వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కొనియాడారు. రాజకీయా



ల్లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రస్తావన ఒక చరిత్ర ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శప్రాయుడు అయ్యారని, రాజకీయాలు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిలువెత్తు నిదర్శనమన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాయుడుపేటలోని పాతబస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, మాజీ మండల అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సూళ్లూరుపే మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య, మాజీ ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డిలు పాల్గొని భారీ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. వైసీపీ క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కాళహస్తి భావన్ అనుదిప్‌ను శాలువాతో సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజల ప్రజలు సుఖంగా ఉన్నారని కొనియాడారు. ఈ ఆరు నెలల పాలనలో కూటమి ప్రభుత్వంపై ప్రజలు విసిగిపోయి ఉన్నారన్నారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ధనలక్ష్మి, ప్రిస్కిల్లా, నాయకులు కలికి మాధవరెడ్డి, తంబిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లిఖార్జునరెడ్డి, పేర్నాటి రాహుల్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులన్నీ పరిష్కరిస్తాం తహసీల్దార్ శ్రీనివాసులు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** రెవిన్యూ సదస్సుల్లో అందే ఫిర్యాదులన్నీ పరిష్కరిస్తామని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శనివారం మండలంలోని లింగసముద్రం గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకొ వాలన్నారు. ఈ సదస్సులను ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకరంగా తీసుకొని నిర్వహిస్తుందన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. కాగా రెవిన్యూ సదస్సులో మొత్తం 50అర్జీలు వచ్చినట్లు తెలిపారు. వీటిలో కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా మిగిలిన సమస్యలను దశలవారీగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ రాజగోపాల్, వివిద శాఖలా అధికారులు పాల్గోన్నారు.



## ఫ్లెమింగో ఫెస్టివల్ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

మీడియా, మెడికల్ క్యాంపు ఏర్పాట్లు, అగ్నిమాపక శాఖ వారు ఫైర్ సేఫ్టీ, ప్రోటోకాల్ తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక తయారుచేసి అధికారులకు విధులు కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే మత్స్య శాఖ అధికారులు పులికాట్ సరస్సు నందు బోటు ప్రయాణానికి అవసరమైనన్ని బోట్లు, ట్రిప్పులు ఎన్ని నిర్వహిస్తారు అని ప్రణాళిక ఏర్పాటు, విధుల కేటాయింపు, లైఫ్ జాకెట్లు, గజ ఈతగాళ్లు, రోప్ తదితర సామాగ్రి అందుబాటుతో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా బోటు ప్రయాణంలో అన్ని రకాల జాగ్రత్తలు చేపట్టి, పర్యవేక్షించాలని మత్స్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత అధికారులు వారి శాఖకు చెందిన ప్రతిపాదనలు ఏమైనా ఉంటే త్వరితగతిన సమర్పించి ఆమోదం పొంది పనులు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, డిఎఫ్ఓ, జిల్లా పర్యాటకశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, ఏపీటీడీసి ఈఈ సుబ్రమణ్యం, డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తండాల్లో మెరుపు దాడులు

**ఏడు మంది సారా కాపరులు అరెస్ట్**

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ ఆచారి ఆధ్వర్యంలో పుంగనూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెద్దతండ నల్లగుంట్లపల్లితండా, పత్రపల్లి తండాల్లో శనివారం మెరుపు దాడులు నిర్వహించారు సారా తయారీకి పనికి వచ్చు 7200 లీటర్ల బెల్లం ఊటనుధ్వంసం చేసి సాయిరా కాపర్లైన బుక్క శంకర్ నాయక్, బుక్క బాలాజీ నాయక్, కమలమ్మ, మునెమ్మ, మూడే శివశంకర్ నాయక్, గిరిబాబు నాయక్, రమేష్ నాయకులను అరెస్ట్ చేసి రిమాండ్లకు తరలించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సూపరిండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణకిషోర్ రెడ్డి అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరిండెంట్ సుబ్రహ్మణ్యం, పుంగనూరు, పలమనేరు ఇన్స్పెక్టర్లు కే సురేష్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జోహార్ బాబు, శ్రీహరి రెడ్డి ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## గంగాప్రసాద్‌పై ఆరోపణలు నిరాధారం

**ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్**



**గూడూరు, మేజర్‌న్యూస్:** పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్‌పై ప్రసారమాధ్యమంలో వచ్చిన సమాచారం పూర్తిగా నిరాధారమైనదని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మద్యాహ్నం పివిఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వ్యవహారాల్లో గంగాప్రసాద్ ఏనాడు తలదూర్చలేదని తెలిపారు. జిల్లా పరిధిలోని నలుగురు ఎంఎల్ఏలను గెలిపించుకుని అధిష్టానం వద్ద మంచి పేరు ఉందన్నారు. గత ప్రభుత్వంలో మాజి ముఖ్య మంత్రి అనుచరులు ప్రకృతి వనరులను దోచుకున్న సమయంలో కళ్ళుమూపుకుని ఉన్నపత్రిక నేడు ఇష్టారీతిని రాయడం సిగ్గు చేటన్నారు. సిలిక, క్వార్ట్జ్, ఇసుక తవ్వకాల్లో గంగాప్రసాద్ ప్రమేయం ఉంటే చూపాలని లేదంటే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆ పత్రికపై పరువు నష్టందావ వేసేందుకు వెనుకాడమని తెలిపారు. ఈ సమావేశంలో పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామాయ్య, పట్టాభి రెడ్డి, ఇజ్రాయేల్‌కుమార్, శివ, భాస్కరెడ్డి, విజయ్‌శేఖర్‌రెడ్డి, అబ్బుల్ రహ్మాన్, సతీష్‌యాదవ్, మేకల కుమార్ పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలు మీద రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాకాడు తాసిల్దార్ రామయ్య కోరారు. శనివారం వాకాడు సచివాలయంలో సర్పంచ్ బండి వెంకట రత్నమ్మ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వాకాడు ఉప సర్పంచ్ పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు నందగోపాల్ రెడ్డి, సన్నారెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, మాజీ జడ్పిటిసి బత్తిన ప్రమీల పాల్గొన్నారు. కొండారెడ్డి నంద గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీలోని నెలకొన్న భూ సమస్యలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో రైతులు పాసు బుక్కులో



పేర్లు వన్‌బి, అడంగల్‌లో మార్పులు చేర్పులు చేయాలని అధికారులకు సూచించారు, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు రైతులకు న్యాయంచేయాలన్నారు. తహసిల్దార్ రామయ్య మాట్లాడుతూ వాకాడులోని ఎలాంటి భూ సమస్యలు ఉన్న, భూ సమస్యల మీద అర్జీలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు ఈ రెవెన్యూ సదస్సులో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, మండల సర్వేయర్ శకుంతల, డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, ఈవో పి ఆర్ డి ఉమామహేశ్వర రావు, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, నాయకులు అన్నమేటి చంద్రయ్య, ఎంపీటీసీ కరుణాకర్, గిరి, విఆర్ఓలు నెల్సన్, వివిధ శాఖల సిబ్బంది ఉన్నారు.

## జగనన్నకు జన్మదినం... ఊరూరా సంబరం

**మండలంలో ప్రతి పంచాయతీలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకొని శనివారం ఊరురా సంబరాలు చేసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చిజన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపుమేరకు రామచంద్రాపురం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీలలో జగనన్న జన్మదిన వేడుకలో ప్రతిచోట మోహిత్ రెడ్డి పాల్గొనడంతో ఆ పార్టీ క్యాడర్‌లో నూతనోత్సాహం నిండుకుంది. హ్యాపీ బర్తడే టు జగనన్న అంటూ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినదించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కూడా చంద్రగిరి నియోజకవర్గంలో రామచంద్రాపురం మండలంలో జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించడం సార్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. రామచంద్రాపురం మండలంలోని పీవీ పురం, నెత్త కుప్పం, అనుప్పల్లి పంచాయతీ నిమ్మలగుంటపల్లి గ్రామాల్లో జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించారు. వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూల



మాలలు వేసి గ్రామస్తుల సమక్షంలో భారీ కేక్‌లను కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. నెమలి గుంటపల్లిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జగనన్న జన్మదినం సందర్భంగా ఊరందరికీ భోజనాలు పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు, ఎంపీపీ ఏవి.బ్రహ్మానందరెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, డివిజనల్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు తాటిరెడ్డి వెంకటరెడ్డి, అనుప్పల్లి పంచాయతీ సర్పంచ్ సాంబయాదవ్, అనుప్పల్లి పంచాయతీ యువనాయకులు బోర్డురెడ్డి నిరంజన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఇరగం రెడ్డి, తాటిరెడ్డి గిరిధర్ రెడ్డి, కానాల శంకర్ రెడ్డి, నరహరి రాయల్, బాల మురళి రాయల్, సాంబయ్య రాయల్, హరినాథ్‌రెడ్డి, దేవరాజురెడ్డి, రమేష్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సాంబ శివ రెడ్డి, దొరస్వామి రెడ్డి, హిమాల్ రెడ్డి, సిద్ధారెడ్డి, రూపు చంద్రారెడ్డి, బాలమురళి రాయల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్‌డబ్ల్యుఎఫ్ ఆద్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఎపిఎస్ ఆర్టీసీ గూడూరు డిపో ఎదుట కండక్టర్, డ్రైవర్లు, అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని కోరుతూ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 10వ రోజుకు చేరుకున్నాయి. శనివారం జరిగిన దీక్షల్లో డిపో కార్యదర్శి డి.శ్రీధర్, గ్యారేజ్ కార్యదర్శి పి.రమణయ్య, కూర్చోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు కే.ఎస్.మన్యం, జి.వి.రమణయ్య, పి.శివకుమార్, కే.కృష్ణయ్య, సి.హెచ్.రాము, ఎం.డి. సాదిక్, కే.సురేంద్ర, ఏం.శేషయ్య, సి.ఐ.టి.యు నాయకులు జోగి. శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్, పి.శ్రీనివాసులు, అడపాల ప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు కె.ఆర్.దాసరి, తదితరులు పాల్గొన్నారు.



## దారి సమస్య పరిష్కారం... సూర్య ఎఫెక్ట్

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పరికిదొన గ్రామపంచాయతీ పరికిదొన యస్సి కాలనీకి చెందిన హిందూ స్మశాన వాటికకు వెళ్ళే దారిని అదే గ్రామానికి చెందిన దొడ్డిపల్లి పురుషోత్తం మూసివేశాడని గ్రామస్తులు తెలియజేశారు. ఈ సమస్య పైన గత నాలుగు రోజుల క్రితం జరిగిన రెవిన్యూ సదస్సులో గ్రామస్తులు స్మశాన వాటికకు దారి సమస్యపై పిర్యాదు చేశారు. సదరు పిర్యాదుపై విచారణ నిమిత్తం గ్రామరెవిన్యూ అధికారిణి జీవన జ్యోతి, సర్వేయర్ మధుసూదన్ రెడ్డి, గ్రామరెవిన్యూ సహాయకులు రెడ్డిరత్న వెళ్ళి విచారణ చేయగా గత రెండు, మూడు తరాలుగా హిందూ స్మశానవాటికకు దారి ఇక్కడే వెళ్తుందని, గ్రామస్తులు తెలియజేశారు. అంతే కాకుండా ఆవుల పబ్బంపండుగ జరిగేటప్పుడు దాదాపు 17 గ్రామాలకు చెందిన కాటమరాయుళ్ళ మొక్కులు చాందినీ బళ్ళు అన్ని అక్కడ వరకు వెళ్ళి తిరిగి వస్తుండేవని, సదరు భూమి ప్రభుత్వభూమి అని గ్రామస్తులు తెలియజేశారు. ఈ విషయం పైన విఆర్ఓ రికార్డులను పరిశీలించి, గ్రామస్తులతో మాట్లాడి ఎట్టకేలకు దారి సమస్యను పరిష్కరించారు.



## ఘనంగా వైఎస్.జగన్ జన్మదిన వేడుకలు

### పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం, రోగులకు పండ్లు పంపిణీ

**తడ మేజర్‌న్యూస్:** పట్టణంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలను సూళ్లూరుపేట మాజీఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆదేశాల మేరకు తడ సర్పంచ్ కెళవి ఆర్ముగం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో సర్పంచ్ చేతులు మీదుగా పుట్టిన రోజు కేకును కట్ చేసి వైయస్సార్సీపి నేతలకు, కార్యకర్తలకు తినిపించారు. అనంతరం పేదలకు అన్నదానంచేసి స్థానిక ప్రభుత్వ ఆస్పటల్‌లో రోగులకు పండ్లను పంచిపెట్టారు. సర్పంచ్ కె ఆర్ముగం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు తిరిగి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కారూరు మునస్వామి రెడ్డి, ఎంపీటీసీ రమేష్ పెరివేడు సర్పంచ్ చిన్నప్ప, ఇరకం సర్పంచ్ గుణశేఖర్, పూడి మాజీసర్పంచ్ శివకుమార్, యాలయ్య, వాసు, మురుగన్, తిరుమల, జయ, ప్రకాష్, యూత్‌లీడర్ రమేష్, వైకాపా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఊరందూరు గ్రామం రెవెన్యూ సదస్సులో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి గ్రామ ప్రజలు. శ్రీకాళహస్తి తహసిల్దార్ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలు వద్దకే పాలన అనే ఉద్దేశంతో గత ఐదు సంవత్సరాలలో కబ్జా కాబడిన భూములు, ప్రభుత్వ భూములు, భూ సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## వైభవంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రమైన వెదురుకుప్పంలో వేడుకలను వైసీపీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. గంగాధర నెల్లూరు వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మి చేతులు మీదుగా చిన్నపిల్లలకు దుప్పట్లు అందజేశారు. మండలంలోని పలు గ్రామాల్లో జగన్ పుట్టిన రోజు వేడుకలను అభిమానులు జరుపుకున్నారు. కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బట్టి సుబ్రహ్మణ్యం, గోవర్ధన్ రెడ్డి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నగరంలో రూ.1.44 కోట్లతో బోర్లు తవ్వకం :ఎమ్మెల్యే

### పలు డివిజన్‌లలో బోర్లు, మోటార్లకు ప్రారంభోత్సవాలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగర వాసుల తాగునీటి కష్టాలు తీర్చడానికి అధిక ప్రాధాన్యత ఇచ్చామని.. గడిచిన రెండు నెలల్లో రూ.1.44 కోట్ల వ్యయంతో 21 బోర్లు తవ్వి, మోటార్లు బిగించినట్లు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. నగరంలో పలు వార్డుల్లో నూతనంగా తవ్విన బోర్లు, బిగించిన మోటార్లను శనివారం ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో నీటి సమస్య తీర్చాలని ప్రజలు, పార్టీ నాయకులు విన్నవించారని.. వారి వినతి మేరకు నీటి సమస్య పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన బోర్లు వేసి మోటార్లు బిగించినట్లు చెప్పారు. ఇటీవల తవ్విన అన్ని బోర్లలో పుష్కలంగా నీరు రావడంతో నీటి సమస్య తీరి స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేయడం సంతృప్తినిచ్చిందన్నారు. ఇదే తరహాలో నగరంలో రోడ్లన్నింటిని బాగు చేయిస్తామన్నారు. గత ప్రభుత్వంలో వార్డులో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత తెదేపా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి చూపిస్తున్నట్లు చెప్పారు. శనివారం 47వ డివిజన్‌పై కాలనీ, 48వ డివిజన్ గాండ్ల వీధి, 45వ డివిజన్ మంగసముద్రం, 35వ డివిజన్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి, 28వ డివిజన్ షౌకారు కాలనీలో బోర్ మోటార్‌లో ప్రారంభించారు. చిత్తూరు ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో నీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యేకు ఆస్పత్రి అధికారులు, వైద్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ ఎ.ప్రసాద్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెదేపా డివిజన్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు మేలుచేసిన పార్టీ వైసీపీనే : కిలివేటి

### కామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు.. ముఖ్య అతిధులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ప్రజలకు మేలు చేసిన పార్టీ ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే అని సూళ్లూరు పేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య అన్నారు. మండలంలోని చిల్లకూరు గ్రామంలోని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలోఉమ్మడి నెల్లూరుజిల్లా కేంద్రసహకార బ్యాంకు మాజీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వై.యస్. జగన్ మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పీటీసి సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, నాయకులు వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవ రెడ్డి, కరుణం రఘునాయుడు, గంజి మాతయ్య యాదవ్, చింత కాని మధునాయుడు, పునబాక ఎంపిటిసి సభ్యులు కన్నలి కుమార్ స్వామి,చిల్లకూరు సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి, చెంబేడు సర్పంచ్ పిన్నాబత్తిన ధర్మయ్య, నాయకులు ఎల్లు మోహన్, అట్ల కృష్ణయ్య, బండి బాలు, సాగి జితేంద్ర, గంజి దయా కృష్ణ యాదవ్, శ్రీపురం మునిరాజ పాల్గొన్నారు.



## రైతులు పంటల బీమా నమోదు చేసుకోండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు సాగు చేసే వరిపంటకు దిగుబడి ఆధారిత పంటల బీమాఉన్నది, పంటరుణాలు తీసుకోని రైతులు వరి పంటకు ఎకరాకు రూ.84లు, ప్రీమియంను చెల్లించి దరఖాస్తు చేసుకోవలెను, పంట ఇన్సూరెన్సు చేసుకున్న రైతులకు పంటనష్టం వాటిల్లినచో వరిపంటకు ఎకరాకు రూ.42000లు కవరేజ్ అవుతుంది, ప్రీమియం చెల్లింపు ఆఖరి తేదీ వరి పంటకు డిసెంబర్ 30లోపు చెల్లించ వలెను, రైతులు పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్రాల అధికారులను లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించవచ్చును,మీ మండల వ్యవసాయ అధికారిణి, హేమలత, తెలిపారు.

## రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్‌గా కే.ఎం వేణుగోపాల్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పట్టణానికి చెందిన టీడీపీ సినియర్ నాయకులు కే.ఎం.వేణుగోపాల్‌ను రాష్ట్ర వన్నెకుల క్షత్రియ డైరెక్టర్‌గా రాష్ట్ర కూటమి ప్రభుత్వం నియమించింది. పలువురు టిడిపి నాయకులు, బిసి సంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టీడిపి నాయంకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించి, పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేశ్‌కు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌కు, పి.ఎస్.మునిరత్నంకి ధన్యవాదాలు తెలిపారు.



## వన వేణుగోపాలస్వామికి పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవరగుడిపల్లి–ఆడారెడ్డిపల్లి సమీపంలో వెలసిన వన వేణుగోపాలస్వామికి శనివారం విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసిన ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం ఏర్పాటు చేశారు.

## స్వర్ణముఖి ప్రాజెక్ట్ చైర్మన్‌గా దామెర

### ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఏకగ్రీవం.. దామెరకు అభినందనల వెల్లువ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెలబల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని భీమవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామెర ప్రసాద్ నాయుడుకు అరుదైన పదవి దక్కింది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించింది.ఇందులో కీలక ఘట్టమైన స్వర్ణముఖి ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఎన్నికలు శ్రీకాళహస్తి పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం నందు అధికారులు ప్రాజెక్టు కమిటీ ఎన్నికలు నిర్వహించారు.స్వర్ణముఖి అనకట్టు అధ్యక్షులు అందరూ భీమవరం గ్రామానికి చెందిన దామెర ప్రసాద్ నాయుడు ను స్వర్ణముఖి ప్రాజెక్ట్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగ ఎన్నికైన దామెర ప్రసాద్ నాయుడుకు ఎన్నికల అధికారులు డిక్లరేషన్‌ను అందించారు. నూతనంగా స్వర్ణముఖి ప్రాజెక్టు చైర్మన్‌గా ఎన్నికైన దామెర ప్రసాద్ నాయుడును సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయ్ శ్రీ, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ రైతులకు సకాలంలో నీళ్లు అందించేందుకు కమిటీలు కృషి చేయాలని కాలువలు ఆధునికరణకు చర్యలు చేపట్టాలని దానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం కార్యానిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, స్వర్ణముఖి ఆనికట్టు పెళ్లకూరు అధ్యక్షులు పాపాడి రాజగోపాల్ రెడ్డి, స్వర్ణముఖి ఆనికట్టు చెంబేడు అధ్యక్షులు మస్తాన్ రెడ్డి, స్వర్ణముఖి ఆనికట్టు పునబాక అధ్యక్షులు వేలూరు హరి నాయుడు, సిద్దులయ్య నాయుడు, మదన్ మెహన్ నాయుడు, మురళి నాయుడు, కెవి నాయుడు, పాలచూరు సుబ్బరామయ్య,పాలచురు నరేంద్ర యాదవ్,పసుపులేటి రవి కుమార్, నూతలపాటి ప్రసాద్ నాయుడు, జనసేన యువ నాయకులు తాళ్ల రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏనుగు దాడిలో శంకరప్ప మృతి బాధాకరం

**-కుటుంబీకులను పరామర్శించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

**-రూ.5 లక్షల పరిహారం ప్రకటన**



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గం, బైరెడ్డిపల్లి మండలం, పాతపేట పంచాయితీ కుప్పనపల్లి గ్రామానికి చెందిన శంకరప్ప గ్రామ సమీపంలో పశువులను మేపుతుండగా మదపటెనుగు దాడి చేయడంతో మృతి చెందాడు. ఏనుగు దాడిలో మృతి చెందాడు. శంకరప్ప ఏనుగు దాడిలో మృతిచెందడం చాలా బాధాకరమని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే స్థానిక అధికారులు, నేతలతో కలిసి పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకున్నారు. శంకరప్ప మృతదేహాన్ని పరిశీలించి సంఘటన వివరాలను అటవీశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతుడు శంకరప్ప వికలాంగుడు కావడంతో ఏనుగు దాడి నుంచి తప్పించుకోలేకపోయాడని అధికారులు వివరించారు. అనంతరం మృతుని కుటుంబీకులను ఆయన పరామర్శించి ప్రభుత్వం తరఫున 5 లక్షల పరిహారాన్ని ప్రకటించారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి మరింత పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

**ఏనుగుల కట్టడికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు:** ఏనుగుల దాడులను నివారించి పంట నష్టం, ప్రాణ నష్టం జరగకుండా కాపాడేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని త్వరలో కుంకి ఏనుగుల ద్వారా ఏనుగుల దాడులను కట్టడి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అంతవరకు అటవీ సమీప ప్రాంత రైతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ డి ఎఫ్ ఓ వేణుగోపాల్, ఎఫ్ ఆర్ వో నారాయణ, ఆసుపత్రి ఆర్ ఎం ఓ శారదా దేవి, బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి, అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

# ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డిని సన్మానించిన మండల నాయకులు

**పలమనేరు మేజర్ న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని ఘనంగా సన్మానించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సాగునీటి వినియోగదారుల సంఘ ఎన్నికైన వారితో కలసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎన్నికైన సాగునీటి సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు తదితరులు ఆయనకుధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగరాజు రెడ్డి, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు జగదీష్ నాయుడు, వెంకటరత్నం,సెల్వ రాజు,రామ్మూర్తి నాయుడు, హరి, గిరి, మంజులమ్మ, సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్ యాదవ్ ,గిరి యాదవ్, సెల్వ,తదితరులున్నారు.



# అక్రమణులను అరికట్టండి....

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ భూముల అక్రమణులను తొలగించాలని తాసిల్దార్ వెంకటరమణ కు పి,వి,పురం పంచాయతీ ప్రజలు ఫిర్యాదు చేశారు. శనివారం పి.వి పురం ఎంపీపీ పాఠశాలలో రెవెన్యూ సదస్సును ఈ సందర్భంగా బలిజపల్లి సమీపంలోని ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పి వి పురం గండి వద్ద నుంచి పంట పొలాలకు నీరు వెళ్లే కాలువ ఆక్రమణకు గురి కావడంతో పొలాలకు నీరు వెళ్లకుండా నక్కల వాగులో కలసి నీరు పోతున్నాయని వాపోయారు పి వి పురం గండి వద్ద నుంచి పంట పొలాలకు పోకుండా కాలువను ఆక్రమించుకున్నారు. తూములు బలిజపల్లి గ్రామస్తులు పూడ్చి వేయడంతో పొలాలపై వెళ్లి నక్కల వాగుకు వెళుతూ ఉన్నాయి. బలిజపల్లి సమీపంలోని ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ బాషా, ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్వో నాగభూషణ్ నాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, టిడిపి నాయకులు విజయ్ కుమార్ రాయల్, నరసింహారెడ్డి, త్యాగరాజులు,రాజేష్, మల్లి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రక్షాళన దశగా శ్రీకాళహస్తి నియోజకవర్గం

**- అభివృద్ధి నాప్రధాన ధ్యేయం**

**- నిజాయితీకి బొజ్జల కుటుంబం పేరు**

**- ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి ధ్యే యంగా పని చేస్తున్నానని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి పంచాయితీ రాజ్ గెస్ట్ హౌస్ లో శనివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఎస్సీ. ఎస్టీ. బీసీ సంక్షేమ హాస్టల్ లలో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. గత వైయస్సార్ పార్టీ పరిపాలనలో అక్రమ కట్టడాలను గుర్తించి ప్రతి మండలంలో కూలగొట్టడం జరిగింది. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో 130 ఇల్లులు కూలగొట్టామని తెలిపారు. రేణిగుంటలో రెండు మూడు ప్రాంతాలలో సుమారు 100 హౌస్ లు కూలగొట్టామని తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలో కొన్ని అక్రమ కట్టడాలు గుర్తించామని తొలగించాము. కొన్ని తొలగించాల్సి ఉంది. లీగల్ సమస్యలు ఉండడంతో కాస్త టైం పడుతుందని తెలిపారు. కబ్జాదారులు అన్ని రికార్డులు సక్రమంగా ఉంటే కోర్టుకు ఎందుకు పోవాలని తెలిపారు. వైయస్సార్ పార్టీ పరిపాలనలో తప్పుడు పనులు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. మహాశివరాత్రి లోపు కొంత భాగం సుందరీ కరణ పూర్తవుతుందని. దేవస్థానంలో ప్రతినెల రాబడి పెరిగింది అని తెలిపారు. గతంలో దళారులు వలన దేవస్థానం ఆదాయానికి గండి పడిందని. నెలకు రెండు కోట్లు ఆదాయం వస్తున్నదని తెలిపారు. శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డినీ. వారి అనుచరులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. రెవెన్యూ సదస్సులు ద్వారా గ్రామాలు వారీగా బియ్యపు మధుసూదన్ రెడ్డి అక్రమాలు మొత్తం బయటపడుతున్న అని తెలిపారు. బొజ్జల కుటుంబం నీతికి జాతికి మారుపేరని. ఒకరికి అమ్ముడు పోవాల్సిన అవసరం లేదని తెలిపారు. మా ముందున్న ప్రధాన కర్తవ్యం శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి. పత్రిక. చానలు వాస్తవాలు ప్రచురించాలని కోరారు. అవాస్తవాలు ప్రచురణ చేస్తే ఉపయోగం లేదని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి మండలంలో వైయస్సార్ పార్టీ నాయకులు భరతం పడుతామని. తొందరలో మరో ప్రెస్ మీట్ లో చాలా విషయాలు బయట పడతాయని తెలిపారు. వైయస్సార్ పార్టీ కబ్జాలు చేసిన వారిని తొందరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. కొంతమంది మీద కేసుల నమోదు కావడం జరిగిందని తెలిపారు. పరార్ లో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కుల పరిరక్షణకై కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా పరిధిలోని రొంపిచెర్ల మండలంలో గల ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాల్లో భాగంగా " వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం " అనే అంశంపై జిల్లా వినియోగదారుల పరిరక్షణ కౌన్సిల్, గ్రేట్ విజన్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నవంబర్ 18 తారీకు నుండి 24వ తారీఖు వరకు జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ వారోత్సవాలు జరుగుతున్నాయని,ఇందులో ప్రధానంగా పాఠశాలలో కళాశాలల్లో గ్రామాలలో సభలో సమావేశాలు ర్యాలీ నిర్వహించి కరపత్రాలు వాల్ పోస్టర్లు,డిజిటల్ వీడియోల ద్వారా వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019 గురించి అలాగే చట్టం ద్వారా వినియోగదాలనుకున్నటువంటి అవకాశాలను పరిహారాలను వివరిస్తూ వినియోగదారుడు కొనుగో వస్తువు కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు పాటించి కచ్చితంగా షాప్ యజమాని దగ్గర నుంచి బిల్లు తీసుకొని తద్వారా నాణ్యత లోపం, సక్రమంగా పనిచేయకపోవడం, తరచూ రిపేర్లు రావడం, కొలతలలో మోసం జరగడం, ఆన్లైన్లో వస్తువు కొనుగోలు మోసం అనే అంశాల పైన జిల్లా పరిధిలో ఉన్న జిల్లా వినియోగదారుల కమిషన్ లో తప్పనిసరిగా వినియోగదారుడు ఫిర్యాదు చేసి నష్టపరిహారాన్ని పొందవచ్చని సూచించారు. అలాగే గ్యాసు, పెట్రోలు, ప్రభుత్వ చౌక దుకాణాల్లో మోసాలు జరుగుతున్నట్లయితే జిల్లా పౌరసరపరాధికారికి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారులకు, జిల్లా ఫుడ్ సేఫ్టీ అథారిటీ అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిరణ్ కుమార్,ఆర్ఎస్డిటి లోకేష్,సీనియర్ అసిస్టెంట్ ముబారక్,పరివర్తన స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అమర్నాథ్,గ్రేట్ విజన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి సుబ్రహ్మణ్యం బాబు,జి వి ఎస్ అడ్వైజరీ కమిటీ డైరెక్టర్ డాక్టర్ రఘునాథ్, రెవెన్యూ సిబ్బంది,వినియోగదారుల క్లబ్బు సభ్యులు పాల్గొన్నారు.






# శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో ఎమ్మెల్యే విజయ శ్రీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కుటుంబ సభ్యులతో శ్రీకా ళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పిఆర్ఓ రవి. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గొబ్బెమ్మ గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ గ్రామోత్సవం కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇన్స్పెక్టర్ సుదర్శన్. దేవస్థానం అధికారులు. సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలు పరిశీలించండి

## -టిడిపి రాష్ట్ర అధ్యక్షుడికి ఏపీఇసిఇఏ జి-3045 వినతి



**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిశీలించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ విజ్ఞప్తి చేశారు. శనివారం మంగళగిరి టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా ఆయన తిరుపతి టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులతో కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..2022 వేతన సవరణలో పెరిగిన జీతభత్యాలు తాలూకా అరియర్స్ వెంటనే ఇప్పించవలసిందిగా కోరారు.వేతన సంవత్సరంలో విద్యుత్ కార్మికులకు జీతభత్యాలు పెంపులో తీవ్ర అన్యాయం జరిగిందని,అరియర్స్ కచ్చితంగా ఇస్తామని విద్యుత్ యాజమాన్యం చెబుతున్నప్పటికీ.. ఇంకా ఆలస్యం అవుతోందని వాపోయారు.2022 కు ముందు వరకు 10 సంవత్సరాల అనుభవానికి ఒక సర్వీస్ ఇన్సెంటివ్ ఇచ్చారు.2022 పి.ఆర్.సి తరువాత ఇన్సెంటివ్ ఆపేశారు.కావున 10,15,20 సంవత్సరాల అనుభవానికి మూడు సర్వీస్ ఇన్సెంటివ్ లను ఇప్పించాలని అన్నారు.25 నుంచి 30 సంవత్సరాలు పనిచేసిన విద్యుత్ కార్మికులకు వారి రిటైర్ మెంట్ తరువాత ఒట్టి చేతులతో పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటికైనా రిటైర్ అవుతున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు వారి గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు.ఎలక్ట్రికల్ యాక్సిడెంట్ లో పనిచేస్తూ మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్నందున,కార్మికులకు మెడికల్ మరియు రిస్క్ కవరేజ్ లు పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.విద్యుత్ కార్మికులకు ఈపీఎఫ్ రికవరీ గ్రాస్ శాలరీ పైన చేయడం ద్వారా ఆర్థికపరమైన ప్రయోజనాలతో పాటు ఈడిఎల్ఐ స్కీం ద్వారా కార్మికుడి యొక్క కుటుంబానికి పూర్తిస్థాయి ప్రయోజనాలు అందుతాయని అన్నారు.ఏపీ జెన్కో,ట్రాన్స్కో,డిస్కం లతో సమానంగా జీతాలు చెల్లించాలని తెలిపారు."యువగళం" పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సంస్థలో మూడు దశాబ్దాలకు పైబడి నేటి వరకు 24/7 పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల క్రమబద్ధీకరణ అలాగే సంస్థలో విలీనంపై శాశ్వత విధానాన్ని రూపకల్పన చేసి..తమ కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావును కోరారు.ఆఖరుగా ఆయన మాట్లాడుతూ..టిడిపి గ్రీవెన్స్ లో తమ వినతి పత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే తక్షణం స్పందించి..వెంటనే తమ వినతి పత్ర లేఖను సంబంధిత విద్యుత్ శాఖ మంత్రికి పంపడం పట్ల తమ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని సుధాకర్ అన్నారు.

# ధ్యానంతో ప్రశాంత జీవనం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ధ్యానం చేయడంతో ప్రశాంత జీవనాన్ని గడపవచ్చని.. ధ్యానంతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని చిత్తూరు సంతపేటలోని రామచంద్ర మిషన్ యోగాశ్రమంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారతీయ సంప్రదాయంలో యోగ, ధ్యానం ఎంతో ప్రాముఖ్యత కలిగిన అంశాలన్నారు. ప్రతిరోజు ధ్యానం చేయడం వల్ల ఏకాగ్రత పెంచుకోవడంతో పాటు మానసిక ప్రశాంతత పొందవచ్చున్నారు. ప్రధానంగా విద్యార్థులు, యువత యోగ, ధ్యానంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి కొద్దిసేపు ధ్యానం చేశారు. అనంతరం పుస్తక ప్రదర్శనలు తిలకించారు. కార్యక్రమంలో రామచంద్ర మిషన్ ప్రతినిధులు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ మరమ్మతులకు ఎమ్మెల్యే బొజ్జల ఆదేశాలు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్సు ప్రాంగణాన్ని శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండు పెచ్చులూడిపడి ప్రమాదకరంగా ఉండడం. ఆర్టీసీ బస్సు డ్రైవర్లకు. కండక్టర్లకు అక్కడ పనిచేసే వారికి. ప్రయాణికులకు కనీస వసతులు లేకపోవడం. బాత్రూములు లేకపోవడం చూసి వెంటనే సంబంధిత మంత్రులకు ఫోన్ చేసి మాట్లాడడం జరిగింది. వెంటనే దీనికి అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని కోరడం జరిగింది. దానికి మంత్రి సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులను పంపిసామని హామీ ఇచ్చారు.

## శ్రీవారిని దర్శించుకున్న
## మాజీ ఎంపీ గల్లా జయదేవ్



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాజీ ఎంపీ గల్లా జయదేవ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# దొంగతనం చేసిన వస్తువులు స్వాధీనం ఇద్దరి అరెస్ట్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి రూరల్ మండలం, వాణి నగర్ లో కాపురముంటున్న నాగస్వాతి అనే మహిళపై 18.12.2024 ఉదయం సుమారు 08.40 గంటల సమయంలో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి, ఒంటరిగా ఉన్న ఫిర్యాది నాగస్వాతి పై దాడి చేసి, ఆమె కళ్ళల్లో కారం చల్లి, ఆమె మెడ లో ఉన్న 38 గ్రాముల బంగారు చైను సామ్ సంగ్ సెల్ ఫోను తీసుకొని వెళ్ళినారు. జరిగిన సంఘటనపై తిరుపతి జిల్లా, SP L .సుబ్బారాయుడు ఐపిఎస్ ఇచ్చిన ఆదేశాలతో, Addl.SP క్రైమ్ నాగభూషణం పర్యవేక్షణలో, చంద్రగిరి SDPO .ప్రసాద్ ఉత్తర్వు మేరకు, ముద్దాయిలును గుర్తించి అరెస్టు చేయమని చెప్పగా, తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్, ఇన్స్పెక్టర్ CI T. చిన్న గోవింద్ ఆధ్వర్యంలో SI రామక్రిష్ణ, PCS ఆరీఫ్, మణి, కరిముల్లా ప్రత్యేక బృందంగా ఏర్పడి, అగ్రహారం గ్రామం బుడుగు ప్రసాద్, (42) ,బుడుగు వసంత(30) ఈ కేసులో ముద్దాయిలను శనివారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తిరుపతి రూరల్ మండలం, చంద్రగిరి, రేణిగుంట 150 బైపాస్ రోడ్డు, R.C పురం సర్కిల్ వద్ద అరెస్టు చేసి, వారి వద్ద నుండి దొంగిలించిన బంగారు తాళిబొట్టు చైను (38 గ్రాములు) , ఒక సామ్ సంగ్ సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. వారు చెప్పిన వాగ్మూలం మేరకు మొదటి ముద్దాయి ప్రసాద్ యొక్క చెల్లెలు రోజరాణి కి మరియు ఫిర్యాది ఉన్న ఆర్థిక లావాదేవిల విషయంగా, ముద్దాయి చెల్లెలు రోజరాణి మరియు తల్లి రేవతి, ముద్దాయిలు కలిసి పథకం ప్రకారం ఫిర్యాది పై అనుమానంతో ఈ నేరానికి పాల్పడినారు.





# శ్రీసిటీని సందర్శించిన టొయామా రాష్ట్ర ఉన్నత శ్రేణి ప్రతినిధి బృందం

## - వ్యాపార సామర్థ్యం, పెట్టుబడి అవకాశాలపై ఆసక్తి

**తడ (శ్రీసిటీ) మేజర్ న్యూస్:** జపాన్‌లోని టొయామా రాష్ట్రానికి చెందిన 16 మంది సభ్యుల ఉన్నత శ్రేణి ప్రతినిధి బృందం శనివారం శ్రీసిటీని సందర్శించింది. టొయామా అసోసియేషన్ ఆఫ్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్స్ చైర్మన్, హొకురికు బ్యాంక్ సీనియర్ సలహాదారు హిడెనోరి ముగినో నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ సాదర స్వాగతం పలికారు. శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలు, ఇక్కడ పరిశ్రమల ఏర్పాటు వలన కలిగే వివిధ ప్రయోజనాలను వివరించారు. 30 కు పైగా జపాన్ కంపెనీల ఏర్పాటుతో శ్రీసిటీ దేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ పరిశ్రమల కేంద్రంగా అవతరించిందన్నారు. చర్చల సందర్భంగా, శ్రీసిటీలోని జపనీస్ ఎంక్లేవ్ గురించి బృంద సభ్యులు ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. శ్రీసిటీ పరిసరాలను సందర్శించి మౌళిక సదుపాయాలు, పారిశ్రామిక కార్యకలాపాలను పరిశీలించారు. పారిశ్రామికవాడ సందర్శన అనంతరం, శ్రీసిటీ వ్యాపార అనుకూల వాతావరణాన్ని హిడెనోరి ముగినో అభినందించారు. శ్రీసిటీ స్థాయి, వ్యాపార సామర్థ్యం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, సమీప భవిష్యత్తులో ఈ ప్రాంతంలో జపనీస్ వ్యాపార వృద్ధి మరింత పెరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశాడు. తన సందేశంలో ఈ పర్యటన పట్ల హర్షం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, టొయామా, ఆంధ్రప్రదేశ్ మధ్య వ్యాపార భాగస్వామ్య బంధాన్ని హైలైట్ చేశారు. సుస్థిర పునరుత్పాదక ఇంధన కార్యక్రమాల అమలు, తీరప్రాంతాలు, వ్యవసాయ, పారిశ్రామిక సామర్థ్యాల విషయంలో ఇరు ప్రాంతాలు సారూప్యతను కలిగివున్నాయని వ్యాఖ్యానించారు. ఈ తరహా సందర్శనలు ద్వైపాక్షిక వాణిజ్యం, ఆర్థిక సంబంధాలను బలపరుస్తాయని పేర్కొన్నారు. శ్రీసిటీ వ్యాపార సామర్థ్యం అంచనా, పెట్టుబడి అవకాశాలపై ఆసక్తిని కనబరుస్తూ ప్రధానంగా ప్రతినిధి బృందం పర్యటన సాగింది. బృందం లో 11 మంది సీనియర్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌లు, నలుగురు టొయామా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో) ప్రతినిధి పాల్గొన్నారు.






## మనసును శాంతపరచేది "ధ్యానం"



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** "ధ్యానం" అనేది..మనసును శాంతపరచి,మనుషుల్లో దాగి ఉన్న అనంత శక్తి మూలాన్ని గుర్తించడంలో సహాయపడే చక్కటి నైపుణ్యమని స్థానిక శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల (ఎస్పీడబ్ల్యూజేసీ) ప్రిన్సిపాల్ సి.భువనేశ్వరి అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల నందు విద్యార్థినుల చేత ఆమె ధ్యానం చేయించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ధ్యానం అనేది సమయ నిర్వహణ శక్తిని పెంచడంలోనూ అలాగే అలసిపోయినప్పుడు కొన్ని నిమిషాల పాటు అయినా ధ్యానం చేస్తే..తక్షణ శక్తి సమ కూరుతుందని తెలిపారు.ఇదే విషయాన్ని ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభ ప్రపంచ ధ్యాన దినోత్సవం ఏకగ్రీవంగా ఆమోదించడం అంటే..ప్రస్తుత ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించే సామర్థ్యం ధ్యానానికి ఉందని గుర్తించడమేనని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ వారు మాట్లాడుతూ..ధ్యానం యొక్క ఆవశ్యకతను వివరిస్తూ జీవితంలో సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు, క్షీణిస్తున్న పరస్పర సంబంధాలను ధ్యానం అనేది సమగ్ర పరిష్కారం చూపగలదని అన్నారు.అదేవిధంగా ఒకరినొకరు ఇచ్చిపుచ్చుకునే మనస్తత్వాన్ని ధ్యానం సమకూరుస్తుందని విశ్వశాంతి కోసం చేసే ప్రయత్నాల్లో ఇది కూడా ఒక భాగమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎన్.సులోచన దేవి,పి.హరిబాబు,ఎన్.నయన కుమార్, జి.దీనవల్లి,కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని 15 నిమిషాల పాటు ధ్యానం చేశారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ హాస్టల్ పరిశీలన మరమ్మతులకు ఎమ్మెల్యే ఆదేశం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి ఎస్సీ. ఎస్టీ. బీసీ హాస్టల్స్ ను శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి శనివారం పరిశీలించారు. బొజ్జల సుధీర్ రెడ్డి స్వయంగా విద్యార్థులను పిలిచి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులలో ఎమ్మెల్యేకి వారి బాధలను తెలిపారు. హాస్టల్ నందు ఉండే రూము చాలా చిన్నదని దానిలో 20 మంది ఉండాలని విద్యార్థులు, విద్యార్థులు పడే కష్టాలను స్వయంగా తెలుసుకున్న ఎమ్మెల్యే హాస్టల్లో మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని ఉన్నతాధి కారులను కోరారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి టిఎంఆర్ కళ్యాణ మండపంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి ఆదర్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, మాజీ మంత్రి రోజా, తిరుపతి మేయర్ శిరీషా, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బారీ ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. కార్యకర్తల జై జగన్ నినాదాల మధ్య భూమన కరుణాకర్ రెడ్డి కేకు కట్ చేసి కార్యకర్తల నడుమ ఘనంగా జగన్మోహనరెడ్డి జన్మదిన సంబరాలు జరుపుకొన్నారు.

## ఘనంగా జగన్ మోహన్ 52వ జన్మదిన వేడుకలు



**వి.కోట, మేజర్ న్యూస్:** వి.కోట ఎన్నికల్లో స్వప్రయోజనం కోసం ఎడాపెడా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అన్నారు. శనివారం స్థానిక వై.యస్.ఆర్. సర్కిల్ నందు ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తర్వాత. మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పి.యన్.నాగరాజు మాట్లాడుతూ మాట్లాడుతూ చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం వై యస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు జీవితాల్లో సమూల మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు. వి.కోట మండల ఎంపీపీ యువరాజు మాట్లాడుతూ జగన్ లేని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందన్నారు. పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ యం.పి.పిలు తమిమ్ ఖాన్,లక్ష్మారెడ్డి వైస్ సర్పంచ్ అక్మల్,సర్పంచులు,యం.పి.టీ.సిలు,వార్డు మెంబర్లు, పంచాయతీ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు,అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రింగ్ ట్రెంజ్ ద్వారా పండ్లతోటలను రక్షించుకోవచ్చు



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రింగ్ ట్రెంజ్ ద్వారా పండ్లతోటలను రైతులు సంరక్షించుకోవచ్చని ఎంపీడీవో బాలాజీ, ఏపీవో మురుగేష్ సూచించారు. మండలంలోని చలమంగళం గ్రామపంచాయతీలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీవో బాలాజీ ఏపీవో మురుగేష్ శనివారం తనిఖీ చేశారు. పండ్ల మొక్కలకు రింగ్ ట్రెంజ్ పనులు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయని ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఉపయోగపడే పనులను చేపట్టడం ద్వారా రైతులు పంటలను పండ్లతోటలను సంరక్షించుకో వచ్చని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

## వీక్ష ది స్కూల్ లో ముందసు నేషనల్ మ్యాథమెటిక్స్ డే సెలెబ్రేషన్స్



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ముందస్తుగా వీక్ష ది స్కూల్ నందు నేషనల్ మ్యాథమెటిక్స్ డే సెలబ్రేషన్స్ ను శుక్రవారం నిర్వహించడం జరిగనది. ఈ కార్యక్రమం లో పిల్లలు మ్యాథమెటిక్స్ యొక్క ప్రత్యేకతను వారు చార్టు ద్వారా వివరిచడం జరిగింది. పిల్లలు అన్ని సబ్జెక్టుల పైన శ్రద్ధతో, ఉపాధ్యాయులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోని గణితం పై పట్టు సాధించి బాల మేధావులుగా రాణించాలని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ తాతి రెడ్డి రామకృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మిట్టపల్లి విముల మేము చిన్నతనంలో పాఠశాల నందు కూడికలను తీసివేతలు గుణకారంలను మొదలైన గణిత సూత్రాలను ఉపయోగించి అవలీలగ గణిత సమస్యల పురస్కరించడం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు ఉద్దండులే పరిష్కరించలేని గణిత సమస్యలను తన ఆపరా మీద సంపత్తితో చిటికలోనే పరిష్కరించి వారి నుంచి ప్రశంసందుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శశి యాదవ్ మాట్లాడుతూ మనలాగే నిరుపేద కుటుంబం జన్మించిన రామానుజన్ ప్రపంచ దేశాల్లో గుర్తింపు తెచ్చుకున్నారని తెలియజేశారు. అమిటి యూనివర్సిటీ డిప్యూటీ మేనేజర్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ నేటి తరం పిల్లలు పెదవులైనటువంటి శ్రీనివాస రామానుజన్, శకుంతల దేవి, ఆర్యభట్ట, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఉపాధ్యాయ వృత్తికి వెన్ను తెచ్చినటువంటి సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహోన్నత వ్యక్తులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన దళారుల అరెస్ట్

# రూ. 20 లక్షల విలువ గల 4 ట్రాక్టర్లు రికవరీ



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పోలీస్ స్టేషన్ పరిదిలోని ఎం ఎం విలాసం పంచాయతీ పరిధిలో ఉన్న గుండ్రాజు ఇండ్లు గ్రామానికి చెందిన మురళి అను వ్యక్తి మధ్యవర్తిగా వ్యవహరిస్తూ రైతులకు మాయమాటలు చెప్పి, బాడుగ డబ్బులు, ట్రాక్టర్ ల ఈఎంఐ డబ్బులను కడతాము అని రైతుల యొక్క వ్యవసాయ ట్రాక్టర్ లను తీసుకొని ఏకాంబరం ఏ చిన్నా, శంకర్ అను వారికి ఇప్పించగా వారు రైతులను మోసం చేసి ట్రాక్టర్ లకు ఈఎంఐ డబ్బులు కట్టకుండా వారికి ట్రాక్టర్ లను ఇవ్వకుండా మోసం చేసినారని వచ్చిన పిర్యాదు మేరకు కార్వేటినగరం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడమైనది. తదుపరి ఈ దినం అనగా 21-12-2024 వ తేది కార్వేటినగరం సీఐ హనుమంతప్ప పర్యవేక్షణలో కార్వేటినగరం రాజ కుమార్ సదరు ముద్దాయిలు అయిన మురళి, ఏకాంబరం ఏ చిన్నా, శంకర్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 20 లక్షల విలువ గల నాలుగు ట్రాక్టర్ లను రికవరీ చేసి సదరు ట్రాక్టర్ లను ఓనర్ లకు అప్పగించడమైనది. ఈ విదంగా ఎవరైనా ఈఎంఐ డబ్బులు కడతాము, బాడుగలకు తొలి డబ్బులు ఇస్తాము అని చెప్పి ట్రాక్టర్లను లేదా మరేదైనా ఇతర ట్రాన్స్పోర్ట్ వాహనాలు అడిగినా వారి మాయలోపడి మోసపోవద్దని పోలీస్ వారు తెలుపడమైనది. ఈ కేసును త్వరితగతిన పరిష్కరించాడని కృషిచేసిన కానిస్టేబుల్,1855 రాజశేఖర్, 144 యువరాజు ప్రతేకంగా అభినందించారు.

## స్పెషల్ ఆధార్ డ్రైవ్‌ను పరిశీలించిన ఎంపీడీఓ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** అంగన్వాడీ విద్యార్థు లకు ఆధార్, జనన ధ్రువీక రణ పత్రాల కోసం నిర్వహి స్తున్న స్పెషల్ డ్రైవ్‌ను శనివారం ఎంపీడీవో బాలాజీ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అంగన్వాడీ విద్యార్థులకు ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలని, అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులకు సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు, అంగన్వాడి టీచర్లు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపంజాణి గ్రామంలో జరుగుతున్న అంగన్వాడి పిల్లలకు స్పెషల్ ఆధార్ ఎన్రోల్మెంట్ బర్త్ సర్టిఫికెట్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఎంపీడీవో పరిశీలించారు. అంగన్వాడి పిల్లలకు ఆధార్ రిజిస్ట్రేషన్ మరియు బర్త్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలని ప్రభుత్వం ఆదేశించిందని ఈ మేరకు అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు ఈ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకొని త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో తెలియజేశారు.

## అనుమాన స్థితిలో వ్యక్తి మృతి



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** అనుమానస్థితిలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పుంగు నూరు మండల పరిధిలో చోటుచేసుకుంది వివరాలు లోకి వెళ్తే మదనపల్లి మండలం కోళ్ల పందిళ్ళపల్లి పంచాయతీ మామిడి గుండ్లపల్లిగ్రామానికి చెందిన గంగులరెడ్డి కుమారుడు సోమశేఖర్ రెడ్డి(32) చంద్రమాకులపల్లి పంచాయతీ పరిధిలోని కృష్ణాపురం మొదటి గేటు గాలేటి గడ్డ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు అనుమానితులైన ముగ్గురిని అరెస్టు చేసి విచారిస్తున్నారు పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం

**కే వి బి పురం, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం రాచ గున్నేరి గ్రామ పంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు పంచాయతీ కార్యదర్శి గోవింద స్వామి పాల్గొన్నారు విద్యార్థులకు ఏ విధంగా యోగా చేయాలి దాని వల్ల కలిగే ప్రయోజనలు ఆరోగ్యం గురించి తెలియజేశారు.




## వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగన్మదిన వేడుకలు



**నగరి, మేజర్‌న్యూస్:** పేద ప్రజల గుండె ధైర్యం జగనన్న అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కేరోజా అన్నారు. శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగన్మదిన వేడుకను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. నగరి మండలం మాంగాడు గ్రామంలో పార్టీ పతాకాన్ని ఎగురవేసి, కేకు కత్తిరించి కార్యకర్తలకు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం టవర్‌క్లాక్ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించి కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలకు అందించారు. పేద ప్రజలకు అన్నదానం చేశారు. ఏరియా ఆస్పత్రిలో బాలింతలకు, రోగులకు పండ్లు, బ్రెడ్డు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకు, పార్టీ శ్రేణులకు గుండెధైర్యమన్నారు. విలువలకు కట్టుబడిన నేత అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం, ఎంపీపీ భార్గవి, వైస్‌చైర్మన్లు, వైస్‌ఎంపీపీలు, పార్టీ మండల, మున్సిపల్ కన్వీనర్లు, వివిధ కార్పొరేషన్ల మాజీ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కోఆప్షన్ సభ్యులు, పార్టీ శ్రేణులు దయ పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాల ఆకస్మిక తనిఖీ

21సీటీఆర్04



**రొంపిచెర, మేజర్‌న్యూస్:** మండలంలో గల జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉర్దూ పర్యవేక్షణాధికారి అప్సర్ ఖాన్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో జరుగుతున్న పరీక్షల నిర్వహణను, పాఠశాలలోని పలు రికార్డులను అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించారు. పాఠశాలలో గల సమస్యలను గురించి ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్ జిల్లా ఉర్దూ పర్యవేక్షణాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని మండల తహ శీల్దార్ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఉగ్రా ణం పల్లి గ్రామంలో రెవెన్యూ సద స్సును నిర్వహించారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ మురళి కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ, విఆర్ఒలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## గణితాన్ని సులువుగా అభ్యసించడం ఎలా : కరస్పాండెంట్ శైలజా కుమారి



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** గణితాన్ని సులువుగా ఎలా అభ్యసించాలో విద్యార్థులకు బృందా వన్ విద్యాసంస్థ కరస్పాండెంట్ శైలజా కుమారి తెలియజేశారు. శనివారం నగరం లోని స్థానిక సంతపేట నందుగల బృందావన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు గణిత దినోత్సవ వేడుకలను కళాశాల కరస్పాండెంట్ శైలజా కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రూబిక్స్ క్యూబ్స్ లో పోటీలు నిర్వహించారు. ఇందులో విద్యార్థిని విద్యార్థులు మూడు నిమిషాలు కాలపరిమితి ఇవ్వగా ఒక్క నిమిషం 12 సెకండ్లు లో 9వ తరగతి. కే .ఈ .సెల్వ కుమార్ ప్రథమ బహుమతి సాధించగా , ఒక్క నిమిషం 18 సెకండ్లు లో 9వ తరగతి విద్యార్థి పూర్ణిమ ద్వితీయ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయిని,, ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణపై తహశీల్దార్‌కు వినతిపత్రం



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని భోజనత్వం యానాది కాలనీలో భూ ఆక్రమణ జరిగిందని రెవెన్యూ సదస్సులో సిపిఎం నాయకులు తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. పుత్తూరు పట్టణంలోని 24 వ వార్డు ఈసలాపురం లో ఈరోజు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగానే సిపిఎం కార్యదర్శి ఆర్.వెంకటేశు, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య గ్రామస్తులతో కలిసి ఎస్ టి కాలనీ భోజనత్వం భూ ఆక్రమ గురైనటువంటి అర్జీ రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ జి వెంకటేశ్వర్లుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్పందించి ఆ గ్రామంలో సందర్శించి భూ ఆక్రమణకు గురైనటువంటి భూమిని సర్వే నిర్వహించి హద్దులుఏర్పాటు చేస్తామని ఇల్లు లేని నిరుపేదలకు అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భోజనత్వం గుంట సర్వేనెంబర్ 44/5 ఆక్రమణకు గురైంది దానిని కూడా సర్వే చేసి మీ గ్రామానికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గంగాధరం, సుబ్రహ్మణ్యం, చంగయ్య వల్లెమ్మ గ్రామస్తుల పాల్గొన్నారు.

## చౌడేపల్లి పిహెచ్ సికి బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ మంజూరు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ప్రభావతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ మంజూరైనదని,దీని కోసం ప్రభుత్వం నుండి యాభై లక్షలు మంజూరైనాయని,దీని ద్వారా గర్భవతులకు మెరుగైన సేవలు అందుతాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.యస్ కే పి.ఓ డాక్టర్ శిరీష,డాక్టర్ పవన్ కుమార్,పిహెచ్ యన్ కృష్ణవేణి,సూపర్ వైజర్ జమున,స్టాఫ్ నర్స్ సునిత తదితరులు పాల్గొన్నారు.

## హోలీక్రాస్ స్కూల్లో ఫ్రీ క్రిస్టమస్ వేడుకలు




**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** పట్టణ ప్రాంతంలోని హోలీ క్రాస్ హైస్కూల్లో ఫాథర్ టి. జోషప్ ఆధ్వర్యంలో శనివారం ఫ్రీ క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులను ఆట పాటలతో క్రిస్టమస్ తాతల వేషధారణలతో డ్యాన్స్ లు వేశారు. పిల్లలతో పాటుగా స్కూల్ ఫాథర్స్ , ఉపాధ్యాయులు కలిసి డ్యాన్స్ లు వేయడం చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందంలో మునిగి పోయారు. అనంతరం ఇటీవల విద్యార్థులకు సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. గెలుపొందిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షీలా వైలెట్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సుదస్సులతోనే రైతుల సమస్యలు పరిష్కారం

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం మత కా మూడి గ్రామం లో సూళ్లూరుపేట తహసిల్దార్ నరసింహారావు, ఆధ్వర్యంలో శనివారం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన రెవెన్యూ సదస్సుతో రైతులకు భూ సమస్య పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. దీంతో మీకు ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలు మాకు అందజేయాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్, వి.ఆర్ ఓ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడులోని దివంగత ముఖ్య మంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద శని వారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.పుట్టినరోజు కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వాకాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడవలూరు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 నుంచి 2024 వరకు పేదల రాజ్యాన్ని వైయస్ జగన్మోహన్ రెడ్డి చూపించారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను పారద్రోలాలని ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దువ్వూరు వెంకటరమణారెడ్డి, పాపారెడ్డి రాజశేఖర్ రెడ్డి,దువ్వూరు భాస్కర్ రెడ్డి, నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, వాకాటి జనార్దన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23 న కుప్పం, 24న రామకుప్పం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విభిన్న ప్రతిభావంతులకు పరికరాల పంపిణీ : కడా పీడీ వికాస్‌మర్మత్



**శాంతిపురం, మేజర్‌న్యూస్ :** ఈనెల 23 న కుప్పం, 24న రామకుప్పం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు విభిన్న ప్రతి భావంతులకు పరికరాల పంపిణీ కొరకు ప్రత్యేక గుర్తింపు శిబిరాల ఏర్పాటు చేయడం జరుగుతుందని వీటిని సద్విని యోగం చేసుకోవాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు చొరవ తో చిత్తూరు జిల్లా లోని దివ్యాం గులు, వయోవృద్ధులకు సహాయ జీవన పరికరాలు పంపిణీ కొరకు జిల్లా పరిపాలనా యంత్రాంగం చిత్తూరు వారి సహకారంతో భారత ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ ALIMCO కుప్పం నియోజకవర్గంలో అర్హత, అవసరత కలిగిన దివ్యాంగులకు, వయో వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులు పరీక్షించి ఎంపిక చేసేందుకు ప్రత్యేక గుర్తింపు శిబిరములను ఏర్పాటు చేయడమైనది. 23-12-2024 (సోమవారం) జడ్పీ బాలుర హైస్కూల్, కుప్పం నందు ఏర్పాటు చేసిన శిబిరమునకు కుప్పం మరియు గుడిపల్లి మండలంలో గల దివ్యాంగులు మరియు వయోవృద్ధులు, 24-12-2024 (మంగళవారం) జడ్పీ బాలుర హైస్కూల్, రామ కుప్పం నందు ఏర్పాటు చేసిన శిబిరమునకు రామకుప్పం, శాంతిపురం మండలంలో గల దివ్యాంగులు, ౧ వయోవృద్ధులకు ఏర్పాటు చేయడమైనది. పైన తెలిపిన శిబిరములకు హాజరగు దివ్యాంగులు ఉపకరణములకై 2 సెట్లు, వికలత్వ ఫోటోలు-4, ఆధార్ కార్డు, సదరం సర్టిఫికెట్, UDID కార్డు/రసీదు. రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రములు, వయోవృద్ధులు ఉపకరణములకై 1) ఫోటోలు-4, 2) ఆధార్ కార్డు, 3) రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రములు తీసుకోని మీ దగ్గరలో ఉన్న శిబిరములకు హాజరై మీకు కావలసిన ఉపకరణములు నమోదు చేసుకోవాలన్నారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినంను పురస్కరించుకుని శనివారం ఊరూరా సంబరాలు చేసుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఆరు మండల కేంద్రాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపు మేరకు ప్రతి పంచాయతీలో జగనన్న జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన



తరువాత కూడా చంద్రగిరి నియోజకవర్గంలోని పాకాల, చంద్రగిరి , చిన్న గొట్టిగల్లు, ఎర్ర వారి పాలెం, రామచంద్రపురం, తిరుపతి రూరల్ మండలాలలో కేక్ కట్ చేసి జగనన్న జన్మదిన వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించారు. అక్షయ క్షేత్రంలో పండ్లు పంపిణీ తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం పంచాయతీ పరిధిలోని అక్షయక్షేత్రంలో వైసీపీ యువజన విభాగం నాయకులు పెద్ద ఎత్తున పండ్లు, బ్రెడ్డు, స్వీట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. ఆ తరువాత పండ్లు, స్వీట్లు, బ్రెడ్ ప్యాకెట్లను అందరికీ అందజేశారు.

## ప్రజా భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు



**తడ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో మీ భూమి మీ హక్కు అనే నినాదంతో గ్రామస్థాయిలో ఉన్న రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే ఈ రెవెన్యూ సదస్సులు అని తడ తాసిల్దార్ శరత్ బాబు అన్నారు. శనివారం కాదలూరులో జరిగిన రెవెన్యూ సదస్సులో గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు భూ కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్యలు, భూ విస్తీర్ణం లో తేడాలు, రీ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, వాటిపై వినతుల తీసుకొని పరిష్కరిస్తామని తాసిల్దార్ తెలిపారు. గ్రామనత్తం భూమి ఆక్రమణలో ఉందని తహసిల్దారుకు అర్జీ రూపం లో తెలుపగా వెంటనే స్పందించి తహసిల్దార్ ఆ భూమిని కొలిపించి స్కూలు క్రీడా మైదానంకు ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం హయాంలో బొమ్మ లతో ముద్రించిన పాస్ పుస్తకాలను రద్దుచేసి ప్రభుత్వ రాజముద్రలతో కొత్త పాసు పుస్తకాలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామ్మూర్తి,ఆయకట్టు సర్పంచ్ వేలూరు మస్తానమ్మ, మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నాయకులు వేలూరు చంద్రయ్య, వల్లం విజయమ్మ, మండల సర్వేయర్ పెంచలయ్య, సీనియర్ అసిస్టెంట్ వనజ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మార్పు మొదలైంది... మాజీ మంత్రి ఆర్కేరోజా

**- టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ బడానేత 100 మందితో పార్టీలో చేరిక**

**- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఆర్కేరోజా**



**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం పెనుమార్పుకు నాంధిపలికింది. ఆరు నెలల్లోనే కూటమి పాలన ప్రజల విశ్వసనీయతను కోల్పోతోంది. దీనికి నగరి మున్సిపాలిటీ కేవీపీఆర్ పేటలో టీడీపీకి చెందిన బడానేత ఈకే అయ్యప్పన్ తన అనుచరులు వందమందితో వైకాపాలో చేరడం సాక్ష్యంగా నిలుస్తోంది. శనివారం కేవీపీఆర్‌పేటలోని తన నివాసం వద్ద పెద్ద ఎత్తున జగనన్న జన్మదిన వేడుకలను నిర్వహించిన టీడీపీ నేత ఈకే అయ్యప్పన్ మాజీ మంత్రి ఆర్కేరోజాను రప్పించి ఆమె సమక్షంలో వైకాపాలో చేరారు. ఇకపై రోజమ్మ నాయకత్వాన్ని బలపరుస్తూ వైకాపాలో కొనసాగుతానన్నారు. అందరినీ మాజీ మంత్రి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు 6 నెలల్లోనే కూటమి పాలన ఏ మేరకు ఉందో అర్థమైపోయిందన్నారు. అన్ని వర్గాలవారు అప్పుడే అసంతృప్తికి లోనయ్యారన్నారు. ప్రజల్లో వస్తున్న మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని కాగితి సచివాలయం వద్ద జరిగిన రెవిన్యూ సదస్సుకు డిప్యూటీ తాహశిల్దార్ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహశిల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని, రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తుల నుండి పిర్యాదులు స్వీకరించారు. మొత్తం 43 పిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం నాయకులు నాగరాజ రెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భారతి, మండల సర్వేయర్ గుణశేఖర్,వి.ఆర్.ఓ లు ఈశ్వరయ్య, మల్లికార్జున రెడ్డి, వెంకట్రమణ, రవినాయక్, విజయకుమార్ రెడ్డి, శ్రీజ, మంజుల, రెడ్డెప్ప, జ్యోతి, సుప్రియ , సుగుణమ్మ, యశోధ, సర్వేయర్లు, మణి, మోహన్ సిబ్బంది, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తాగునీటి ట్యాంకులను పరిశీలించిన ఎంపీడీఓ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలంలో ఉన్న కోటర్వేడు గోపిశెట్టి పల్లి గ్రామ పంచాయతీ లో త్రాగునీటి ట్యాంకులు స్వయంగా ఎంపీడీవో చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలోఎప్పటికప్పుడు ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ చేయ వలసినదిగా బాధ్యత పంచాయతీ కార్యదర్శికి మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉండాలన్నారు. నెలకు ఒకసారి ట్యాంకులను క్లోరినేషన్ చేసి, త్రాగునీటి పైపులను లీకేజీ లేకుండా, చూసుకోవాలన్నారు. కలుషితమైన త్రాగునీరు తాగడం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# సముద్రతీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు అధికారులు సమన్వయంతో చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సముద్ర తీర ప్రాంతాల వద్ద భద్రత ఏర్పాట్లు సంబంధిత విభాగాల అధికారులు సమన్వయంతో చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాలులో జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ చైర్మన్ హెూదాలో మాట్లాడుతూ అదనపు ఎస్పి కోస్టల్ సెక్యూరిటీ పోలీస్, విశాఖపట్నం వారు సూచించిన మేరకు కోస్టల్ పోలీస్ స్టేషన్ దుగరాజ పట్నంకు సంబంధించిన కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ మరమ్మత్తులకు, కాంపౌండ్ వాల్ నిర్మాణం అంశాలకు సంబంధించి నిధుల అందుబాటు మేరకు పరిశీలించి అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు పంపడం జరుగుతుందన్నారు. మెరైన్ అధికారుల కోరిన మేరకు పూడి రాయి దరువు వద్ద జెట్టి నిర్మాణానికి స్థలం గుర్తించారని అధికారులు చెబుతూ, అటవీ, పర్యావరణ తదితర అనుమతులు వచ్చిన తర్వాత జెట్టీ నిర్మాణానికి అవసరమైన 48 కోట్ల రూపాయల నిధులను షార్ వారు ఇస్తామని తెలిపారని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఆ మేరకు సంబంధిత ఫారెస్ట్, రెవెన్యూ తదితర అధికారులు పురోగతి చూయించాలని కలెక్టర్ అన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లేటప్పుడు తమ ఆధార్ కార్డు బయోమెట్రిక్ కార్డు వెంట తీసుకొని వెళ్లేలా చర్యలు చేపట్టాలని అవగాహన కల్పించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి నాగరాజును కలెక్టర్ ఆదేశించారు. తూపిలి పాలెం దుగరాజపట్నం బీచ్ లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మెరైన్ పోలీసు అధికారులకు సూచిస్తూ దానికి అవసరమయ్యే నిధులను సమకూరుస్తామన్నారు. మన రాష్ట్రానికి చెందిన బోట్లు గుర్తించడానికి వాటికి నిబంధనల మేరకు కలర్ కోడింగ్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోస్టల్ సెక్యూరిటీ పోలీస్‌లో ఖాళీలను భర్తీ కొరకు కోరగా సంబంధితశాఖలు వారి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లా మత్స్యశాఖ వారు కోస్టల్ సెక్యూరిటీ అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు అవసరం మేరకు సముద్రంపై అక్రమంగా చేపలవేట జరగకుండా జాయింట్ పెట్రోలింగ్ చేయాలని సూచించారు. తమిళనాడు నుండి మత్స్యకారులు మెకనైజడ్ బోట్లతో అక్రమంగా మన వైపు ఉన్న సముద్ర జలాల్లో చేపలు పట్టడం జరుగుతోందని అధికారులు తెలుపగా సదరు అంశం ప్రభుత్వం దృష్టికి పరిష్కార దిశగా తీసుకెళ్లామని కలెక్టర్ తెలిపారు. అలాగే వారాంతపు సెలవులలో, పండుగల సందర్భాలలో తగినంత మంది గజ ఈతగాళ్లను బీచ్‌ల వద్ద మెరైన్ పోలీసుల సమన్వయం చేసుకుని ఏర్పాటు చేసి పనిచేసేలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మత్స్య శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. తగినన్ని నైలాన్ రోప్‌లు, లైఫ్‌జాకెట్లు తదితర సామాగ్రి అవసర ముందని కోస్టగార్డ్ అధికారులు తెలుపగా సామాగ్రిని వారికి అందజేయాలని జిల్లా మత్స్యశాఖ అధికారినీ ఆదేశించారు. మెరైన్ పోలీసులు మాట్లాడుతూ తిరుపతి కలెక్టర్ చొరవతో తిరుపతి జిల్లా తీరప్రాంతమైన శ్రీనివాసపురం వద్ద సముద్రంలో నెల్లూరు జాలర్లు చిక్కుకున్న సమయంలో వారిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకు రావడంలో వారి కృషి అభినందనీయమన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది కోస్టల్ పోలీస్ అధికారులు మత్స్యకారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించినప్పుడు సమన్వయం చేసుకుని పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ క్రైమ్ నాగభూషణరావు, అదనపు ఎస్పీ కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ మధుసూదన్ రావు, కస్టమ్స్ ప్రివెంటివ్ డివిజన్ తిరుపతి సూపరింటెండెంట్ శ్యాంసుందర్ రెడ్డి, కోస్ట్ గార్డ్ అధికారి బేగ్, డిఎస్పి గిరిధర్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, మెరైన్ పోలీస్ అధికారులు మాలకొండయ్య, వేణుగోపాల్ రెడ్డి, ఇండియన్ నేవీ నుండి కోస్టల్ సెక్యూరిటీ అధికారి ప్రతాప్ రెడ్డి మాయాన్క్ శర్మ, పోర్ట్ సిఐఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం నైవేద్యం విరామం అనంతరం స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.

# శ్రీవారిని దర్శించుకున్న కాశీ మఠం పీఠాధిపతి సంయమీంద్ర సరస్వతి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల వేంకటేశ్వర స్వామి వారిని కాశీ మఠం పీఠాధిపతి శ్రీమద్ సంయమీంద్ర సరస్వతి దర్శించుకున్నారు. శనివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ మహా ద్వారం వద్ద చేరుకున్న పీఠాధిపతికి ఆలయ అర్చకులు, అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



# రెవెన్యూ సదస్సులకు 947 అర్జీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి శనివారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 43 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో నేడు జరిగిన రెవెన్యూ సదస్సులో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 10364 అర్జీలు అందాయని అందులో నేడు 947 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్‌పై-213, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్‌పై-97, క్యాస్ట్ వెరిఫికేషన్-11, మీ సేవ ద్వారా రెవెన్యూ పై -21, రీ సర్వే పై-13, ల్యాండ్ గ్రాబింగ్ పై-2, ఫాం 22ఎ పై-6, ఆర్ఓఆర్‌పై -473, ఇతర విషయాలకు సంబంధించి 84 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 39 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడం జరిగిందని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే

**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. శనివారం పివిఆర్‌కళ్యాణ మండపం నందు జరిగిన ఫ్రీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పాస్టర్లకు నూతన బట్టలు అందించారు. క్రిస్మస్ పర్వదినం ప్రాశస్త్యాన్ని వివరించారు. ఇంకా ఈకార్యక్రమంలో ఎంఎల్ఏ సతీమణి సంధ్యా రాణి, తెలుగుదేశం నాయకులు ఇజ్రాయేల్ కుమార్, బిల్లు చెంచురామయ్య, నటశేఖర్, మస్తాన్‌నాయుడు, పెద్దసంఖ్యలో క్రిస్టియన్ సోదర, సోదరీమణులు పాల్గొన్నారు.



# రూ.200కోట్లు పనులను జనవరి చివరికి పూర్తి చేయాలి

### కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పల్లె పండుగలో భాగంగా జిల్లా అభివృద్ధికి కేటాయించిన రూ.200కోట్ల పనులను జనవరి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా అధికారులతో వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మాట్లాడుతూ పల్లెపండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. గ్రామాభివృద్ధిని వేగవంతం చేయడం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం పొంది జిల్లా అభివృద్ధికి సంబంధించిన 200 కోట్ల రూపాయల పనులను జనవరి చివరి నాటికి అన్నీ పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో వందకోట్ల రూపాయలకు సంబంధించిన పంచాయితీరాజ్ పనులను 70శాతం సంక్రాంతి పండగ నాటికి పూర్తి చేయాలని, మిగిలిన 30శాతం పనులను జనవరి చివరికి పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ సంబంధించిన పనులు పూర్తి చేయాలని, అనిమల్ షెల్టర్స్, హార్టికల్చర్, మిగతా మెటీరియల్ కంపోనెంట్, ఎంసీసీ స్థాయిలో మరో వంద కోట్ల పనులు ఉన్నాయని వీటిని కూడా డిసెంబర్ 31 నాటికి అనిమల్ షెల్టర్స్ 900 పూర్తి చేయాలని, హార్టికల్చర్, జిజిఐ, సోక్ పిట్ వంటి పనులు జనవరి 31 నాటికి పూర్తి చేసేలా లక్ష్యంగా పెట్టుకొని పనిచేయాలనీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి రామ్మోహన్, ఎంపిడిఓలు, సహాయ ప్రాజెక్ట్ అధికారులు డ్వామా తదితర అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వి యూనివర్సిటీ వేదికగా మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం వైఎస్ఆర్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్, ఆధ్వర్యంలో ఎస్ వి యూనివర్సిటీ ప్రకాశం భవన్ వద్ద బాణాసంచాలు పేల్చి కేక్ కట్ చేసి మరియు బ్లడ్ డొనేషన్ చేశారు . ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ రథ సారథి, మహానేత ముద్దు బిడ్డ, పేద బడుగు బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన జననేత జగనన్నకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ 2029 ఏపీ ఎన్నికల్లో గెలిచి మళ్లీ సీఎం అవుతారని తెలిపారు కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బిడివిఎస్ వ్యవస్థాపకుడు కొండ యుగంధర్, ఏపీ వీహెచ్ఎస్ సెక్రెటరీ ముని , వైయస్సార్ ఎస్ యు భాకరాపేట అధ్యక్షుడు హరి, రాజా, లిఖిత్ ,బోస్ సాయి ,మధు, వెంగళరావు, గోకుల్, వంశి, సుధీర్, పవన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:**



కార్వేటినగరం మండల కేంద్రం గాండ్ల మిట్ట కూడా వద్ద మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వైయస్సార్ పార్టీ ఇన్చార్జి కృపా లక్ష్మి ఎంపీపీ లతా బాలాజీ మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్, సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఎంపీటీసీలు మండల కోఆప్షన్ సభ్యులు, ఉపాధ్యక్షులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు చిత్తూరుకు చెందిన సి.పి రామ్మూర్తి మొదటి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమార్తె కోమల, అల్లుడు కార్వేటినగరం లో సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్ ,మనవడు సుధీర్ కుమార్ ,వీరు కుటుంబ సమేతంగా రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయడం జరిగినది.

## నింద్ర మండలంలో ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

**నగరి, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి రోజా ఆదేశాలు మేరకు నింద్ర మండల కేంద్రంలోని



రెడ్డిగుంట వద్ద వైస్సార్సీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పార్టి నాయకులు కేక్ కటింగ్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ మహానేత వైస్సార్ విగ్రహానికి మండల నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నింద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. నింద్ర మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరు కలిసి కావనూరు మరియు కచ్చరవేడు నందు కేక్ కట్ చేసి జగన్ అన్న జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, ఎంపీపీలు, జడ్పీటీసీలు ఎంపీటీసీలు, సర్పంచులు, వైసిపి కుటుంభసభ్యులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్ రైతులకు ఈకేవైసీ తప్పనిసరి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రాథమిక వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించి రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ చేసుకోవాలని ఎంపీడీవో బాలాజీ అన్నారు. మండలంలో 2829 రైతులకు గాను ఇప్పటి వరకు 317 మంది రైతులకు ఈకేవైసీ పూర్తి చేయడం జరిగిందని, రైతులు సహకరించి ఈకేవైసీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో బాలాజీ తెలిపారు. శనివారం చలమంగళం గ్రామపంచాయతీలో సచివాలయ సిబ్బంది ద్వారా జరుగుతున్న ఈకేవైసీ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.

## ఘనంగా జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** మాజీ సిఎం, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కుప్పంలో టీం-మిథున్ రెడ్డి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ సిఎం జగన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా శనివారం కుప్పం పట్టణంలోని కదిరిబండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెద్ద స్థాయిలో అన్నదానం సైతం నిర్వహించారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. టీం మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో కుప్పంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలేపల్లి రవి, ఎన్.టీ. వెంకటేష్, సునీల్ ,వసనాడు మురళీ, ఈశ్వర్, కృష్ణ, మురళీధర్,నీలిమ, కుమరేష్, మురుగేశ్ , రాజా, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్సార్ సర్కిల్ వద్ద మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కేక్ కటింగ్, పేదలకు స్టీల్ ప్లేట్స్. అన్నదాన కార్యక్రమాన్ని అనంతరం శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ వద్ద రోగులకు పండు పాలు బిస్కెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రివర్యులు మరియు పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ నాయకుల మధ్య కార్యకర్తలు మధ్యలో అత్యంత వైభవంగా నిర్వహించారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా భారీ కేక్ ను ఏర్పాటుచేసి పార్టీ పెద్దలు నాయకులు మధ్యలో కేక్ కటింగ్ చేసి పంచారు. పేదలకు అన్నదానం చేశారు.



అదేవిధంగా అధికారంలో లేకపోయినా స్వచ్ఛందంగా పార్టీ పైన అభిమానంతో ఈ కార్యక్రమం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదేవిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి, తొట్టంబేడు మండలం ఇంచార్జ్ ఉన్నాం వాసు నాయుడు, ప్రభాకర్ రెడ్డి, చంద్రయ్య నాయుడు, పసల కృష్ణయ్య, భాస్కర్ ముదిరాజ్,కంట ఉదయ్ కుమార్, శ్రవణ్ కుమార్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, ఫాజల్, జిలాని,వల్లం గోపి, చెర్లోపల్లి శ్రీనివాసులు,డాక్టర్ శంకర్, మైనంపాటి మస్తాన్, వేలూరు రమేష్,ఆశ కిరణ్, ధన, కళ్యాణ్ కుమార్, ముని రెడ్డి, ముని కుమార్, శంకర్, గంగాధర్ ముదిరాజ్, దేవి ప్రెస్ శేఖర్, సుధాకర్ రెడ్డి, ప్రసాద్, ఈశ్వర్ సాయి, వైయస్సార్ సిపి నాయకులు. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శాంతిపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని పలు గ్రామాల గ్రామాల్లో వైకాపా శ్రేణులు ఘనంగా జన్మదిన వేడుకలు జరిపారు సొన్నేగానిపల్లి పంచాయతీ కూతేగానపల్లి గ్రామంలో



జెడ్పిటిసి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు దండి కుప్పం పంచాయతీ చౌడంపల్లిలో వైయస్సార్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జన హృదయ నేత గా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసులు గే లుసుకున్నా గెలుచుకున్న జగన్మోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డ కలకాలం చల్లగా ఉండాలని దీవించారు రానున్న కాలంలో జగన్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆశించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి కో ఆప్షన్ నెంబర్ నిషార్ మండలంలో పలు సర్పంచులు ఎంపీటీసీలు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు వైయస్సార్ నాయకులు రమేష్ బుజ్జి ఆనంద్ రెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురం జలాశయం అధ్యక్షుడిగా ముని కృష్ణయ్య

***- జల వనరుల శాఖ నియామక పత్రాన్ని అందజేసిన అధికారులు***

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలం అమ్మపల్లి పంచాయతీలో ఉన్న కృష్ణాపురం జలాశయం అధ్యక్షులుగా ముని కృష్ణయ్య (అన్నామలై), ఉపాధ్యక్షులుగా అప్పలరాజు నియామక పత్రాన్ని జలవనుల శాఖ చిత్తూరు కార్యాలయంలో సర్టిఫికెట్‌ని జల వనరుల శాఖ ఎస్సీ విజయ్ కుమార్, ఈ ఈ ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ప్రాజెక్ట్ అధ్యక్షులు మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయాన్ని అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, సాగునీటి సంఘాలు ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకున్న సాగునీటి సంఘాల సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జై కాయ నిధులతో ప్రాజెక్టు అభివృద్ధి చేస్తామన్నారు, స్థానిక శాసనసభ్యులకు ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జల వనరుల శాఖ అధికారులు ఈ ఈ మురళీకృష్ణ రాజు, డీఈఈ మురళి రాజు, జేఈ రవి ప్రకాష్, ఏఈ భాస్కర్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, పార్టీ నాయకులు మాదిరాజు మురళి కృష్ణంరాజు, రామచంద్రరాజు, రమేష్, సుబ్రమణ్య రెడ్డి, సోమశేఖర్ యాదవ్, గణేష్ రాజు, హేమత్ రెడ్డి, లవ కుమార్, రుక్కు బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శివశంకర్, బాబు రాజు నాయకులు కార్యకర్తలు సన్మానించారు.



# సమాజ శ్రేయస్సే జెసిఐ లక్ష్యం: శేషసాయి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** సమాజ శ్రేయస్సు కోసం నిరంతర సేవా కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యంగా జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ కృషి చేస్తుందని తిరుపతి నగర జెసిఐ నూతన అధ్యక్షుడు శేషసాయి తెలిపారు. శనివారం తిరుపతి నగర పరిధిలోని కరకంబాడి మార్గంలో గల ఓ ప్రైవేటు హోటల్లో జెసిఐ తిరుపతి పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం అటహాసంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, జెసిఐ జాతీయ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి, జోనల్ అధ్యక్షులు భరత్ కుమార్ హాజర్రై నూతన కమిటీ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా శేషసాయి మాట్లాడుతూ 1994 నుండి తిరుపతిలో జెసిఐ వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ హితానికి పనిచేస్తుందన్నారు. జెసిఐ ఆశయాలకు అనుగుణంగా నూతన కమిటీ సేవా కార్యక్రమాలను చేపడుతుందని హామీ ఇచ్చారు. నేటి ఆధునిక యుగంలో యువతకు ఉపయుక్తంగా



ఉండే వివిధ నైపుణ్య శిక్షణ తరగతులను నిర్వహిస్తూ వారి అభ్యున్నతి కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జెసిఐ తిరుపతి పట్టణ నూతన కార్యదర్శి దిలీప్ కుమార్, కోశాధికారి దిలీప్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు, జెసిఐ ప్రతినిధులు జివిఎల్. మనోహర్, జోనల్ ఉపాధ్యక్షులు ప్రమోద్ కుమార్, కృష్ణమూర్తి, భాస్కర్ నాయుడు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**పెనుమూరుచ మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన పెనుమూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శనివారం జన్మదిన సంబరాలు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహాసముద్రం దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో పెనుమూరు, కలవగుంట గ్రామాలలో పెద్ద ఎత్తున జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో స్వప్రయోజనం కోసం ఎడాపెడా హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై విసుగుచెందిన రాష్ట్ర ప్రజలందరూ జగన్ పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. పెనుమూరు లోని స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి యువనేత వైకాపా మాజీ మండల అధ్యక్షుడు మహాసముద్రం సురేష్ రెడ్డి, అధ్యక్షులు కామసాని విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో ఎవరు చెయ్యని విధంగా సుపరిపాలన అందించిన ఘనత కేవలం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజలు జీవితాల్లో సమూల మార్పులకు నాంది పలికారని పేర్కొన్నారు. రాజకీయాల్లో వైయస్ జగన్ ప్రస్తావన ఒక చరిత్ర ఇచ్చిన మాటకు కట్టుబడి ఎందరికో ఆదర్శప్రాయుడు అయ్యారని కొనియాడారు రాజకీయాలు ఇచ్చిన మాటను



నిలబెట్టుకోవాలనే విలువలకు వైయస్ జగన్ నిలువెత్తు నిదర్శనం అన్నారు. జగన్ లేని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కుంటుపడిందన్నారు. అనంతరం పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలవగుంట గ్రామంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, జెడ్పిటిసి దొరస్వామి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహాసముద్రం సురేష్ రెడ్డి, గోవిందరెడ్డి, చక్రవర్తి నాయుడు, దూది మోహన్, రామచంద్ర భూపతి, గిరిధర్ రెడ్డి, లోకేష్ రెడీ , ఈశ్వర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, దేవరాజులు రెడ్డి, కండిగ మధు, కిరణ్ రెడ్డి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేటలో ఘనంగా జననేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖరరెడ్డి ముద్దు బిడ్డ మాట తప్పని మడమ తిప్పని మహానాయుకుడు వైసిపి పార్టీ వ్యవస్థాపకుడు పులివెందుల పులి బిడ్డ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను సూళ్లూరుపేట మండల అధ్యక్షులు అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు . అనంతరం సూళ్లూరుపేట ఆర్ టి సి బస్టాండ్ సెంటర్లో ఉన్న వైయస్ రాజశేఖరరెడ్డి, డా: బి ఆర్ అంబేద్కర్, గాంది , విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కార్యకర్తలు, నాయకుల మధ్య అనిల్ రెడ్డి




చేతుల మీదుగా జగన్మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బారీ కేకును కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. అంతే కాకుండా పేదలకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జననేత ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల మనసులో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానాయుకుడు అన్నారు. బడుగు బలహీన వర్గాల , ఆశాజ్యోతి రైతుల పక్షి పాతిగా ఉంటూ అభివృద్దే లక్ష్యంగా పరిపాలకుడుగా దేశంలోనే మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. అన్నిటి కంటే మంచి మనసుతో నాయకత్వానికి నిజాయితీకి నిలువెత్తు రూపం అన్నారు. ఆయన అధికారంలో ఉన్న లేక పోయినా ఆయన ఎక్కడ అడుగు పెట్టిన జనం నీరాజనం పలుకుతూ ఆయన పై ప్రేమ తగ్గటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, శివాలయ మాజీ చైర్మెన్ సుబ్రమణ్యం రెడ్డి, తుపాకుల ప్రసాద్, బందిలి మహేష్, అల వల సురేష, మోహనరెడ్డి, కృపాకర్ రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, వాసు మొదిలి 'రమేష్ రెడ్డి, కె.సురేష్, సర్పంచలు రాజా, క్రిష్ణయ్య, ధనంజయ రెడ్డి, సన్నారెడ్డి గోపిరెడ్డి, పాలా మురళి, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**రొంపిచెర్ల, మేజర్న్యూస్:** రొంపిచెర్ల మండల కేంద్రంలో మండలి అధ్యక్షులు చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి 52 వ జన్మదిన సందర్భంగా కార్యకర్తలు మధ్యలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం బాషా, వైఎస్ఆర్సీపీ నాయకులు రాం ప్రసాద్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, నాగిరెడ్డి, గుండ్లూరు రామచంద్రా రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, శ్రీనాథ నాయుడు, బాలాజీ, కోటా వెంకటరమణ, భాస్కర్ రెడ్డి, రకీబ్, అల్లాబక్షు, ఎల్. మహబూబ్ బాషా, హరిక్రిష్ణా రెడ్డి, సురేంద్ర నాయుడు, బాబు, బషీర్, కుమార్ రెడ్డి, గురు, ఉమాపతి రెడ్డి, ఐడియా కాలేషా, కోటా వెంకటరమణ, సైపుల్లా ఖాన్, ఓబులేషు, మంజూర్, గురు, జాకీర్, నిజాముద్దీన్, మస్తాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**ఎస్ఆర్ పురం, మేజర్ న్యూస్:** మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 56 వ జన్మది నాన్ని పురస్కరిం చుకొని గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో



పాటు, పల్లె పల్లెనా ఘనంగా జన్మదిన సందర్భంగా నాయకులు కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. శనివారం జగన్ జన్మదిన కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి నేతలు, అభిమానులు,కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ ఆర్సిపి నియోజకవర్గం సమన్వయకర్త కృపా లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృపా లక్ష్మి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని, అలాగే నేతలు కార్యకర్తలు నిరాడం బరంగా ఆయన సేవలను కొనియాడాలని సభాముఖంగా తెలిపారు. ఆమెకు వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ జెడ్పిటిసి గురవారెడ్డి, మండల అధ్యక్షులు మనీ,ఎంపీపీ జనార్దన్, సర్పంచ్ సీనయ్య, రఘు, నరేంద్ర, ఎంపిటీసీ సిద్దయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు వాసు, రామారావు, రెడ్డప్ప,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాలప్ప, నాయకులు చిట్టి మహేష్ ఆనందయ్య, హరి, వెంకటేష్ రెడ్డి ,మనీ, రిషి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు

**పెద్దపంజాణి, మేజర్న్యూస్:** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజును పెద్దపంజాణి మండల కేంద్రంలోని నేలపల్లి రోడ్డు కూడలిలో గల వైయస్సార్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వైయస్సార్సీపీ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## లక్ష్మీనరసింహ విద్యాసంస్థలో ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**కార్వేటినగరం మేజర్న్యూస్:** స్థానిక లక్ష్మీనరసింహ జూనియర్ కళాశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. కళాశాల నిర్వహకులు దిలీప్ కుమార్ మాట్లాడుతూ యేసు క్రీస్తు సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. కరుణా దయా ఓర్పు శాంతి మార్గం ద్వారా ప్రజలలో శాంతి నిలుకొలుపుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ కిషోర్ మాట్లాడుతూ ప్రపంచమంతా శాంతి నెలకొల్పాలని అందులో విద్యార్థుల పాత్ర చాలా కీలకము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్గాభవాని శీను, సతీష్, వేణుగోపాల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా జలవనురుల శాఖ అధికారులను సన్మానించిన మండల నాయకులు

**కార్వేటినగరం మేజర్న్యూస్:** మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తనయుడు మాదిరాజు మురళి కృష్ణంరాజు, జిల్లా జల వనరుల శాఖ ఎస్సీ విజయ్ ప్రకాష్ ను, ఈ ఈలు



ప్రసాద్, మురళి కృష్ణరాజును మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జిల్లా జల వనరుల శాఖ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతరం వారు మాట్లాడుతూ కృష్ణాపురం జలాశయం అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలన్నారు.

## ఆదవరం సచివాలయం రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసిల్దార్

**కె.వి బి పురం, మేజర్ న్యూస్:** మండలంలోని కండ్లూరి పంచాయతీ సచివాలయంలో ఆధరం పంచాయతీ ఆధవరం గ్రామంలో రెవెన్యూ గ్రామ సభలను తాహసిల్దారు మునిరత్నం నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా తమ భూముల రికార్డులను నమోదు చేసుకోవచ్చని అందుకే గ్రామ సభలు చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకొని వారి సాగు భూమి రికార్డులను సరి చేసుకోవాలని తాహసిల్దార్ తెలిపారు. తల్లిదండ్రుల పైన ఉన్న భూములను వాళ్ళ తదనంతరం వారి పిల్లలు రెవెన్యూ రికార్డు నమోదుకు వినతి పత్రాలు అందించారు కొంతమంది సాగు చేస్తున్న భూములకు కూడా రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని వినతి పత్రాలు పలువురు రైతులు అందించారు ఈ సందర్భంగా తాహసిల్దార్ తో పాటు మండల సర్వేయర్ సురేష్ వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్ ఆరోగ్య శాఖ ఏఎన్ఎం టి విజయ్ నిర్మల సిబ్బంది విజయ్ కృష్ణ, దనుషా, ప్రకాష్ దేవి ప్రియ మాధవి వెంకటాద్రి తదితర అధికారులు నాయకులు కాలంగి రిజర్వాయర్ ఆయకట్టు ప్రెసిడెంట్ ఓ.రాజారెడ్డి ఆదరం చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ అంకాల తుకారాం బాబ్జి సురేష్ రమేష్ వినోద్ జనార్ధన్ మునయ్య దాసరి జనార్ధన్ నాగరాజు మహేంద్ర నాయుడు జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయానికి వితరణ చేయటం నా అదృష్టం

**- చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి**

**చంద్రగిరి, మేజర్న్యూస్:** శ్రీ నాగాలమ్మ ఓం శక్తి అమ్మవారి ఆలయానికి నా చేతులతో వితరణ చేయటం నా అదృష్టంగా భావిస్తున్నాన ని చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఐరాల లోకేష్ రెడ్డి అన్నారు. చంద్రగిరి పట్టణం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ నాగాలమ్మ ఓం శక్తి ఆలయ నిర్మాణానికి అవసరమగు 40 వేల రూపాయల విలువచేసే సిమెంటు,ఐరన్ శనివారం లోకేష్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు అమ్మవారి ఆలయాన్ని నిర్మించటం,అందులో తనను భాగస్వాములుగా చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి ఆలయ నిర్మాణంలో పాలుపంచు కోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. అమ్మవారి ఆలయ నిర్మాణంలో తనకు అవకాశం కల్పించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి పనులకు అన్ని వేళల తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.శ్రీ నాగాలమ్మ ఓం శక్తి అమ్మవారి కృప అందరిపైనా కలగాలని కోరుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలిందర్ గారు ,యూత్ నాయకులు హేమంత్ రెడ్డి. మైనార్టీ నాయకులు. అక్బర్ గారు. శివ బాలాజీ, మనోజ్,శేఖర్, ఉషా, పార్వతి, ఆలయ కమిటీ సభ్యులు.. సుబ్రహ్మణ్యం. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## పురుగుల మందు తాగి ఒకవ్యక్తి ఆత్మహత్యాయత్నం

**పుంగనూరు మేజర్ న్యూస్:** పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన పుంగనూరు పట్టణ పరిధి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే డిగ్రీ కళాశాల ప్రక్కన నివసిస్తున్న కాశి కుమారుడు చంద్రశేఖర్(31) కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన పుంగనూరు ప్రభుత్వ తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారుదర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది .

## ఆర్‌కే బద్రినారాయణకు జన్మదిన సుభాకాంక్షలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామిక వేత్త, రాజకీయ నాయకులు, ఆర్‌కె విద్యాలయ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల, సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలల కరస్పాండెంట్ డికే బద్రినారాయణ జన్మదిన వేడుకలను శనివారం బీవి రెడ్డి కాలనీలోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. బలిజ సంఘ నాయకులు, తెలుగుదేశం, జనసేన నాయకులు, ఆర్‌కె కళాశాల ప్రిన్స్‌పాల్ ఎం.రమేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు కేక్ కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## రెవెన్యూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంతంలో రెవెన్యూ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాసిల్దార్ నాగరాజు తెలిపారు. కార్వేటి నగర్ మేజర్ పంచాయతీలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో 25 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ త్యాగ రాజు, మండల సర్వేర్ బాబు, సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్, ఇంచార్జ్ ఈఓపీఆర్‌డి నాగరత్నమ్మ ఆర్‌ఐ కిరణ్ కుమార్,వీఆర్వోలు బాలు, తేజ, సుబ్రహ్మణ్య స్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు రవియాదవ్, టౌన్ అధ్యక్షులు జగన్నాథం ఎండోమెంట్ ఈఓ కృష్ణనాయక్, రైతులు పాల్గొన్నారు.



## జగన్ జన్మదిన వేడుకలు

**తిరుపతి రెవిన్యూ, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రధాన ద్వారం వద్ద విద్యార్థి నాయకులు వి.హరిప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వారి జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థి నాయకులు హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకపోయినా జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు మా గుండెల్లో ఉంటారని వారు చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మరవరని కొనియాడారు. వారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం ప్రజలు ఆశించిన స్థాయిలో మెరుగైన సేవలు అందించడంలో విఫలమైంది. అందువల్ల ప్రజలు మళ్లీ జగనన్నే రావాలి ఎల్లప్పుడు జగనన్నే ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థి నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## సర్కిల్ కార్యాలయానికి ప్రింటర్ వితరణ

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** నాయుడుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయానికి కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం ప్రింటర్‌ను వితరణగా అందజేసారు. శిరసనంబేడు గ్రామానికి చెందిన కె.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత వేలూరు కళ్యాణ్ రెడ్డి నాయుడుపేటసర్కిల్‌కార్యాలయంలో అవసరాల నిమిత్తం ప్రింటర్‌ను సీఐ బాబీకి ట్రస్ట్ ప్రతినిధి, తెలుగుదేశంపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వేలూరు మురళీకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ట్రస్ట్ తరఫున ప్రింటర్ అందజేయడం పట్ల సీఐ బాబి ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు.



## నీటిని తగ్గించాలని రైతుల ఆందోళన

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు గ్రామ పంచాయతీలో దాదాపు 350 ఎకరాల్లో నాట్లు వేసుకోవడానికి అదును తప్పుతుందని, ఇకనైనా కల్లూరు చెరువు నీటిని తగ్గిస్తే నాట్లు వేసుకునే వెసులుబాటు కలుగుతుందని చెరువు ఎగువ భాగంలో ఉన్న వాకాడు జంజాలపాడు రైతులు కోరారు. శనివారం ఎగువప్రాంత రైతులు చెరువు వద్ద ఆందోళన చేశారు. రైతు గురవయ్య మాట్లాడుతూ చెరువు ఎగువ భాగంలో అందురు ఎకరా లోపల ఉన్న సన్నా, చిన్న కారు రైతులు ఉన్నారన్నారు. పంట పండితేగాని పూటగడవని పరిస్థితి తమదన్నారు. అధికారులు తమ బాధను దృష్టిలో ఉంచుకుని ఆదుకోవాలన్నారు.



## ప్రతి వ్యక్తి ధ్యానాన్ని దినచర్యలో భాగం చేసుకోవాలి

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ధ్యానాన్ని ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగం చేసుకోవాలని ప్రముఖ సిమ్స్ కార్డియాలజిస్ట్ వనజాక్షమ్మ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడారు. ధ్యానం అన్ని సమస్యలకు, సమగ్ర ఆరోగ్యానికి చక్కటి పరిష్కార మార్గమని సూచించారు. ధ్యానం ద్వారా మానసిక ఒత్తిడి తగ్గింపు, శాంతి శ్రేయస్సు, ఆధ్యాత్మిక ఎదుగుదల ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ధ్యానం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని ప్రకటించడం హర్షింపదగ్గ విషయమన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా చిన్న, పెద్ద అన్న తారతమ్యం లేకుండా హృద్రోగ సమస్యలతో బాధపడుతున్నారని, వీటన్నిటికీ ధ్యానం చక్కటి పరిష్కార మార్గమన్నారు. భారతదేశంను ఆయుష్మాన్ భారత్‌గా చూడాలన్నదే ప్రతి ఒక్కరి సంకల్పంగా గుర్తించి ధ్యానాన్ని ప్రోత్సహించాలన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడుకు ఘన సన్మానం

**ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు ఎస్సివి.నాయుడును సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించారు. పెళ్లకూరు మండలం చెంబేడు ఆయకట్టు చైర్మన్‌గా భీమవరం ప్రసాద్ నాయుడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును వారి నివాసంలో సూళ్లూరు పేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ, మాజీ ఎంపి నెలవల సుబ్రహ్మణ్యంలతో శనివారం కలిసి ఘనంగా సన్మానించ్చారు. ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండలం టిడిపి అధ్యక్షులు సంచి కృష్ణయ్య, చెంబేడు ఆయకట్టు ప్రెసిడెంట్ టిడిపి నాయకులు భీమవరం ప్రసాద్ నాయుడు, నెలబల్లిప్రసాద్ నాయుడు, మురళి నాయుడు, శాఖమూరి కృష్ణమ నాయుడు, ఒట్టికుండల శేఖర్ నాయుడులు సిద్దులు నాయుడు, మదన్ నాయుడు, రాము, నలుగురు టిసి మెంబర్లు మర్యాదపూర్వకంగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడును కలిశారు.



## స్వీయ రక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

**హెల్మెట్ వాడకంతో ప్రాణాలు పదిలం... ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్య బాబు**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజలు స్వీయ రక్షణ వహించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నిత్యబాబు పేర్కొన్నారు. శనివారం విజయం విద్యాసంస్థల అధినేత తేజో మూర్తి ఆధ్వర్యంలో చిత్తూరు నగరంలోని స్థానిక మిట్టూరు నందు గల డిగ్రీ కళాశాల నందు హెల్మెట్ వాడకంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్పి సాయినాథ్, ట్రాఫిక్ సిఐ నిత్య బాబు పాల్గొన్నారు. ఇందులో భాగంగా శ్రేయస్రానంతో ద్విచక్ర వాహన ర్యాలీని విజయం డిగ్రీ కళాశాల నుంచి గాంధీ విగ్రహం, జిల్లా కోర్టు, దర్గా సర్కిల్ మీదిగా విజయం డిగ్రీ కాలేజీ వరకు నిర్వహించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ సి నిత్య బాబు మాట్లాడుతూ హెల్మెట్ వాడడం ద్వారా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం విజయం విద్యా సంస్థల అధినేత ఎం తేజోమూర్తి మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల ద్వారా నిరంతరం జరుగుతున్న విపత్తులను ప్రాణ నష్టాన్ని తెలియజేస్తూ తమ విద్యాసంస్థలో అన్ని విభాగాల లోని సిబ్బంది తప్పనిసరిగా శిరస్రానం ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## తూపిలిపాలెం వద్ద సముద్రంలో వ్యక్తి మృతి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తూపిలిపాలెం సముద్ర విహారానికి వచ్చిన ముగ్గురు వ్యక్తుల్లో ఇద్దరూ ఒడ్డు మీద ఉండగా మరొక వ్యక్తి సముద్రంలో స్నానానికి వెళ్లి గల్లంతై మృతి చెందాడు. పోలీసులు కథనం మేరకు దొరవారిసత్రం మండలం తన్నేలి గ్రామానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు ఒక స్నేహితుడు ముగ్గురు కలిసి శనివారం వాకాడు మండలం తూపిలి పాలెం సముద్రం చూసేందుకు విహారానికి వచ్చారు. సతీష్‌రెడ్డి అనే వ్యక్తి సముద్రంలోకి స్నానానికి వెళ్లి కొంతసేపు కనిపించకపోవడంతో సతీష్ రెడ్డి అన్న మునిశేఖర్ రెడ్డి, మరో స్నేహితుడు చైతన్యకృష్ణ ఇద్దరు కలిసి చుట్టుపక్కల స్థానికులకు తెలియపరచడంతో కొంతమంది మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లి గాలించుక కొద్దిసేపటికి అలల తాకిడికి మృతుడు సతీష్ రెడ్డి ఒడ్డుకు కొట్టుకొచ్చాడు. వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి బాలిరెడ్డి పాలెం ప్రభుత్వ ఆసుపత్రికి మృతుడు సతీష్ రెడ్డిని పోస్టుమార్టం నిమిత్తం పంపిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన సతీష్ రెడ్డి కుటుంబీకులు శోక సముద్రంలో మునిగిపోయారు.



## ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌ని విడుదల చేయాలి

**సర్టిఫికెట్స్ లేక విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ఎస్ జూనియర్ కళాశాల వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.3580కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయికుమార్ జిల్లా అధ్యక్షులు ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా విద్యాదీవెన, వసతి దీవెనలను మార్చినది కానీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించడంలో అలసత్వం వహిస్తోందని అందువల్ల విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి గురవుతున్నారన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక మరో పనికి వెళ్లలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆ మేరకు విద్యార్థులకు అడ్మిషన్స్ సమయాల్లో, పరీక్షల సమయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు పెట్టకూడదు అనే స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం వల్ల విద్యార్థుల వద్ద నుండే పేరు మోసిన కళాశాలలో ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు ప్రభుత్వ యంత్రాంగం వీటన్నిటిని చూస్తూన్నారు. విద్యా సంవత్సరం అమలై, విశ్వవిద్యాలయాలు వాటి అనుబంధ ప్రైవేట్ కళాశాలలో పీజీ అడ్మిషన్స్ కేవలం రియంబర్స్మెంట్ అందకపోవడం వల్ల పదిలక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి ప్రభుత్వం పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డి.మహేష్‌ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధార్థ పూర్ణ, రాజు, ప్రవీణ్, రమేష్ కుమార్, శ్రీను, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.



## విద్యార్థులచే గణిత నమూనాలు ప్రదర్శన

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** జాతీయ గణిత దినోత్సవంను పురస్కరించుకొని శనివారం మండలంలోని దేవళంపేట సోక్రటీస్‌ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ ఆధ్వర్యంలో విద్యార్థులచే గణిత నమూనాలను ప్రదర్శించారు. కరస్పాండెంట్ గుణశేఖర్ మాట్లాడుతూ సి.వి.రామన్ జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో ముందస్తు గణిత దినోత్సవాన్ని జరుపుకోవడం విద్యార్థులచేగణిత నమూనాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. విద్యార్థులు వివిధ రకాల గణిత నమూనాలను తయారుచేసి ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి సివి రామన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్‌రెడ్డి, ఢిల్లీ బాబు, దిలీప్, విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పలమనేరు మేజర్‌న్యూస్ :** అలుపెరగని యోధుడు,ప్రజా సంక్షేమ రథసారథి, అభివృద్ధి ప్రదాత,జనహృదయ విజేతైనా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పలమనేరు పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద పార్టీ నాయకులు,అభిమానులు, కార్యకర్తలతో కలిసి భారీ కేక్ కట్ చేసి జగనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడఆధ్వర్యంలో జరిగింది. భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం రోడ్డుపై బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండి సుధా, ఎస్ కే ఎస్ జాఫర్,మురళీకృష్ణ,చెంగారెడ్డి, కమల్, హేమంత్, కోదండరామయ్య, నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్,శ్రీనివాసులు,హైదర్,రహీమ్ ఖాన్,నరేష్, హేమంత్ యాదవ్,గోవిందస్వామి,వైసిపి నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



**తొట్టంబేడు మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం దిగువసాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు కయ్యూరు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ... విద్యతో పాటు విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం సాధించాలన్నారు. సృజనాత్మక కృత్యాలతో విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలన్నారు. ఆటలు, పాటలు, నృత్యాలు, చిత్రలేఖనం, పద్య పఠనం, ప్రాజెక్ట్ పనులు, ప్రయోగాలో మెళకువలు నేర్చుకుంటే సర్వతోముఖాభివృద్ధికి అవి తోడ్పాటు అందిస్తాయన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చిత్రలేఖన ప్రదర్శన నిర్వహించారు. ఫోటో చిత్రలేఖం పోటీలలో విద్యార్థులు

## మానవత్వం చాటుకున్న కుప్పం ఎన్టీఆర్ ఫ్యాన్స్




**కుప్పం, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో మరణించిన అభిమానికి అర్థిక సహాయం చేసి కుప్పం ఎన్టీఆర్ ఫ్యాన్స్ మానవత్వం చాటుకొన్నారు. వివరాల్లోకి వెళ్తేగుడుపల్లి మండలం, దిన్నేపల్లి గ్రామానికి చెందిన జూనియర్ ఎన్టీఆర్ అభిమాని గత సంవత్సరం రోజులుగా క్యాన్సర్ తో పోరాడుతూ అనారొగ్యంతో చికిత్స పొందుతూ శనివారం మరణించారు.ఈ మరణ వార్త తెలుసుకొన్న కుప్పం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ మానవత్వం చాటుకున్నారు.కుప్పం ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శివ రాయల్, సంపత్, చిన్నా, ప్రభాకర్ లు మట్టి ఖర్చులు గాను ఎన్టీఆర్ పేరు మీద 10 వేళ రూపాయలు ఆర్థిక సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## అంబేద్కర్ పై అనుచిత వ్యాఖలు అమానుషం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్ :** పార్లమెం టులో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్ షా బేషరతుగా జాతికి క్షమాపణ చెప్పాలని పెళ్లకూరు మండల దళిత నాయకులు యాగని జాకబ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాలుగా అంటరానితనం అనే మురికి కూపంలో మగ్గిపోతున్న అనేక మంది జీవితాలకు వెలుగు చూపిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. భారతదేశంలో అప్పటి వరకు లేని సమానత్వాన్ని సౌభ్రతత్వాన్ని స్వేచ్ఛను అందించిన మహనీయుడు అంబేద్కర్ ను పార్లమెంటు సభ సాక్షిగా హేళనగా మాట్లాడడం చాలా బాధకు గురి చేసిందన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత ను ,రాజ్యాంగం పై చర్చ జరుగుతున్న తరుణంలో అలా మాట్లాడడం దేశ ప్రజలను దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఇది తీవ్రమైన అమానుష చర్యగా పేర్కొన్నారు . అమిత్ షా తక్షణం భారత జాతికి, భరతమాత ముద్దుబిడ్డ, రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగుల వయోవృద్ధుల
# సహాయ పరికరాల శిబిరం

**మేజర్‌న్యూస్:** పట్టణంలోని బసవరాజా హై స్కూల్ నందు శనివారం నిర్వహించిన దివ్యాంగుల వయోవృద్ధుల సహాయ పరికరాలు శిబిరం ఆర్డిఓ భావన అధ్యక్షతన నిర్వహించారు. ఆమెమాట్లాడుతూ దివ్యాంగుల వయోవృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కొరకు జిల్లా పరిపాలన యంత్రాంగం చిత్తూరు వారి సహకారంతో భారత ప్రభుత్వం కృత్రిమ అవయవాల తయారీ సమస్థఅర్హత అవసరం కలిగిన దివ్యాంగులను పరీక్షించి ఎంపిక చేయడం జరిగిందనిఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నలుమూల నుండి పెద్ద సంఖ్యలో వయోవృద్ధులు వికలాంగులు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో ఎం ఆర్ ఓ రాము ఎంపీడీవో లీలా మాధురి ఎంఈఓ చంద్రశేఖర్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆర్ ఐ పనింద్ర కుమార్, జగదీష్, పంచాయతీ సెక్రటరీలు ,రెవెన్యూ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాస




**పలమనేరు మేజర్ న్యూస్ :** పురపాలక సంఘ కార్యాలయంలోని నీలం సంజీవరెడ్డి కౌన్సిల్ హాల్ నందు శనివారం 11 గంటలకు మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.అజెండాలోనితొమ్మిదవ అంశాన్నికౌన్సిల్ సభ్యులు రద్దు చేశారు. అదేవిధంగా పట్టణంలో 26 వార్డుల్లో కలిపి 60 వేలు జనాభా ఉన్న వీధిలైట్లు ఏర్పాటు చేయుటకు ఇద్దరే ఉండడం వలన చాలా ప్రాంతాలలో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనికౌన్సిల్ దృష్టికి తెలపడం జరిగింది.వీధిలైట్లో ఏర్పాటు చేయుటకుక్రొత్తగాచేర్చుకోవాలనిమున్సిపల్ కమిషనర్ కు కౌన్సిల్ సభ్యులు తెలిపారు. అదేవిధంగా అంబేద్కర్ వర్ధంతిని మున్సిపల్ కార్యాలయంలో ఎందుకు నిర్వహించలేదని కౌన్సిలర్ శ్యాంసుందర్ రాజ్అధికారులను ప్రశ్నించారు.మూడు నెలలకు ఒకసారి మీటింగ్ ఏర్పాటు చేస్తేవార్డుల్లోని ప్రజల సమస్యలనుఏ విధంగాపరిష్కరించాలనితెలిపారు.చైర్మన్ అనారోగ్య కారణం వలననిర్వహించలేకపోయామనికౌన్సిలర్ మండి సుధాతెలిపారు. ఇకమీదట ప్రతి నెల సమావేశం నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా 26 వార్డుల్లో వీధి కుక్కలు పట్టే ప్రక్రియ వేగవంతం చేయాలనిఅధికారులకు తెలిపారు. అదేవిధంగాశివాలయం వద్దతోపుదు బండ్లు వ్యాపారం నిర్వహించుకునే వారు. రాత్రిపూటతోపుదుబండ్లనుతీసుకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా స్కూల్లో కాలేజీలు వదిలే సమయాలలోయమహా స్కూటర్ల పై వెళ్లేవారు అధిక శబ్దాలునిర్వహిస్తున్నారు.అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలకు కళాశాలలకు వెళ్లే, వాహనాలు వలన తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని కౌన్సిలర్ కిరణ్ అధికారుల దృష్టికి తెలిపారు. పోలీసులు ఇక మీదట సాయంకాల సమయంలో జిలాని సర్కుల్ వద్ద పోలీసులను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా గోవర్ధనా మెడికల్ నుండి వేణుగోపాలస్వామి గుడి వరకువన్ సైడ్ పార్కింగ్ ఏర్పాటు చేయాలనికౌన్సిలర్ నాగరాజ్ అధికారుల దృష్టికి తెలిపారు.అనంతరం మున్సిపల్2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టాల్సిన బడ్జెట్ వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోవైసీపీ కౌన్సిలర్లు, టిడిపి కౌన్సిలర్లు, అన్ని శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా హైందవ శంఖారావ పోస్టర్ల ఆవిష్కరణ



**పలమనేరు మేజర్ న్యూస్ :** ఏ.పీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో వచ్చే నెల 5న విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చేతులు మీదుగా శనివారం ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో విశ్వహిందూ పరిషత్, ఆర్.ఎస్.ఎస్ నాయకులు ఆయన్ను కలసి బహిరంగ సభకు విచ్చేయాలని ఆహ్వానించారు. హిందూ దేవాలయాలను ప్రభుత్వ నియంత్రణ నుండి విముక్తి చేసి స్వయం ప్రతిపత్తి కలిగిన ఒక ఉత్తమ ధార్మిక వ్యవస్థకు అప్పగిస్తూ వెంటనే చట్ట సవరణ చేయాలనే ఉద్దేశ్యంతో విశ్వహిందూ పరిషత్ జాతీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందని వారు పేర్కొన్నారు. విజయవాడ లైలా గ్రీన్ మేడోస్ ప్రాంతంలో జనవరి 5 న జరగనున్న ఈ కార్యక్రమానికి హిందువులందరూ విచ్చేసి తప్పక జయప్రదం చేయాలనిఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి వేలు, జిల్లా ఉపాధ్యక్షులు రామమూర్తి, ఆర్.ఎస్.ఎస్ విభాగ అధ్యక్షులు రవికుమార్, చెంచు రెడ్డి, విశ్వనాథం శెట్టి, స్థానికులు జనార్దన్, జగన్మోహన్ తదితరులుపాల్గొన్నారు.

## జనం అందరి గుండెల్లో అభిమాన నాయకుడు జగన్మోహన్ రెడ్డి

**- మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్**



**పూతలపట్టు మేజర్ న్యూస్ :** జనం అందరి గుండెల్లో అభిమాన నాయకుడు వైయ స్సార్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు శనివారం మండల కేంద్రంలో గల పి కొత్తకోట గ్రామం నందు 52వ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ రాజకీయాల మేరు పర్వతం మంచితనానికి నిలువెత్తు రూపం యువతకు ఆదర్శం భవితకు మార్గదర్శకం పెద్దలపట్ల ఎనలేని గౌరవం పేద ధనిక తేడా చూడని స్వభావం కొండను సైతం ఢీకొని నైజం మీ ఆశయం సమన్నతం మీ భావాలు నిత్య నూతనం నీతి నిజాయితీకి మారుపేరుగా ప్రజలే దేవుళ్ళుగా రాజకీయాలు తనదైన ముద్రను సొంతం చేసుకున్న నాయకుడా వర్ధిల్లు వెయ్యాలన్నాడు పేదల బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్నారు అదేవిధంగా పూతలపట్టు మండల సీనియర్ నాయకులు మాజీ పెనుగొండ పరిశీలకులు తలపులపల్లి బాబు రెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవ సందేశంగా ఆత్మస్థైర్యం సంకేతంగా ఆత్మ అభిమాన సౌందర్యంగా తెలుగుజాతి కీర్తి పతాకంగా ప్రభవించిన జగన్ నమ్మిన తథాగతుడా అలుపరిగిన శ్రామికుడా సకల వర్గాల సంక్షేమ స్వప్ని కూడా అన్నారు ప్రతినెల క్యాలెండర్ ప్రకారంగా నేరుగా ప్రజల ఖాతాలకు పంపిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు నవరత్నాలు పథకాలలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాయన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దేవిక వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి మురళి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ నంగా రాజరత్నం రెడ్డి సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి అధ్యక్షులు జై చంద్ర రెడ్డి మాజీ సింగల్ విండో అధ్యక్షులు దొరస్వామి రెడ్డి జై చంద్ర రెడ్డి నాయకులు అమర్ నాథ్ రెడ్డి మాజీ ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ మాసులమని ఎమ్మెస్ మనీ నాయకులు నాగరాజు షణ్ముగం బాలాజీ జైపాల్ నరేష్ రెడ్డి తవైయస్సార్ కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## అక్కగారిపేటలో జననేత జన్మదినోత్సవం



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** వైసీపీ అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి 52 వ జన్మదిన వేడుకలు మండలంలోని అక్కగారిపేట గ్రామంలో మండల వై.య. స్సార్. సీపీ ఎస్.సి. సెల్ అధ్యక్షులు చుట్టు గురవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరి కొకరు పంచుకుంటూ జగన్ మోహన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు తైదులపాటి రఘురామయ్య,నీలాం పోలయ్య,ఇలుపూరి వెంకటేశ్వర్లు,వైసీపీ అభిమానులు చక్రం హేమంత్,పేట హరీష్, కుట్లూరు ఉమేష్,మచ్చల సందీప్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** జగనన్న పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని ఎన్నికల్లో సుప్రయోజనాల కోసం ఎడాపెడా హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వంపై విసుకు చెందిన రాష్ట్ర ప్రజలు అందరూ జగనన్న పరిపాలన కోసం ఎదురుచూస్తున్నారని ఓజిలి మండల వైకాపా అధ్యక్షులు పాదర్తి హరినాథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ఓజీలిలో శనివారం వైయస్సార్సీపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ విగ్రహానికి భారీ గజ మాలలు వేసి , భారీ కేకును కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉచ్చూరు హరినాథ్ రెడ్డి, గెడి. శ్రీధర్ రెడ్డి,ముమ్మడి సుబ్బారావు యాదవ్, ఎంపీటీసీ సభ్యులు గుంటమడుగు రఘురాం రాజు, దామోదర్ రాజు, మండల మహిళ అధ్యక్షురాలు పాకనాటి ప్రవీణ, కో ఆప్షన్ సభ్యులు షేక్.ఖాదర్ భాషా, సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, సర్పంచ్ యాగసిరి గోపాలయ్య, పెంచలయ్య, పోలయ్య,జెడ్డా చంద్ర, వెంకట సుబ్బరాజు, మురుగేష్, గోపాలయ్య, కాకాని రవి, పాల్గొన్నారు.